


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 08, డిసెంబర్ 2023 16 పేజీలు


# ట్రైబుల్ ధమాకా



ఖమ్మం కంఠంలో పదవుల హారం

కంచుకోటకు కాంగ్రెస్ పెద్దపీట

రాష్ట్ర మంత్రివర్గంలో మనదే పైచేయి

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా నిలిచే ఖమ్మం జిల్లాకు అపూర్వ గౌరవం లభించింది. ఆది నుండీ వెన్నుదన్నుగా నిలుస్తున్నందుకు ప్రతిఫలంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రితో పాటు మొత్తం ముగ్గురికి మంత్రి వర్గంలో చోటు కల్పించింది. మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్కను ఉప ముఖ్యమంత్రి పదవి వరించగా, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు తొలి కేబినెట్‌లోనే ప్రమాణ స్వీకారం చేసి జిల్లా ఖ్యాతిని మరోమారు చాటారు. కీలకమైన రెవెన్యూ శాఖతో పాటు సాగునీటి, రోడ్లు భవనాల శాఖలు జిల్లాకు చెందిన నేతలకు దక్కడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతి పథంలో మరింత పరుగులు పెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

8లో..

## భట్టికి పట్టాభిషేకం

మధిర, ప్రభాతవార్త

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపిన మల్లు భట్టివిక్రమార్కను ఉప ముఖ్యమంత్రి పదవి వరించింది. కరుడుగట్టిన కాంగ్రెస్ నేతగా పార్టీకి విధేయుడిగా ఎదిగిన భట్టీకి కాంగ్రెస్ అధిష్టానం కీలక పదవిని అప్పగించింది. ముఖ్యమంత్రి పదవి కోసం సైతం భట్టి పేరును పరిశీలించిన అధిష్టానం రాజకీయ సమీకరణల నేపథ్యంలో డిప్యూటీ సీఎంగా నియమించింది. రాష్ట్ర మంత్రివర్గంలో ఒకే ఒక్కరికి ఉపముఖ్యమంత్రి పదవి దక్కడం, అది కూడా మన జిల్లాకు చెందిన భట్టీకి దక్కడంతో యావత్ జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



## పరిణితికి పట్టం

పెద్దాయనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది. అపార రాజకీయ అనుభవంతో పాటు పదవులకు వన్నె తెచ్చే తుమ్మల నాగేశ్వరరావును మరోమారు మంత్రి పదవి వరించింది. బీఆర్ఎస్ పోకడలపై తీవ్ర అసంతృప్తితో ఉన్న తుమ్మలను ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం టిక్కెట్ కేటాయించడంతో పాటు తొలి మంత్రి వర్గ విస్తరణలోనే చోటు కల్పించి గౌరవించింది. టిడిపి ఆవిర్భావంతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన తుమ్మల నాటి నుండి నేటి వరకూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలక నేతగా కొనసాగుతున్నారు. టిడిపిలో ఓ వెలుగు వెలిగిన తుమ్మలను బీఆర్ఎస్‌లోనూ అంతటి ప్రాధాన్యత లభించినప్పటికీ పాలేరు ఓటమి తరువాత క్రమంగా ఆయన ఆ పార్టీకి దూరమవుతూ వచ్చారు. ఇదే అదునుగా రాజకీయ పరిణితి కలిగిన తుమ్మలను చేరదీయడంలో సఫలీకృతమైన కాంగ్రెస్ ఖమ్మంలో మంత్రిగా ఉన్న పువ్వాడ అజయ్‌కుమార్‌పై పోటీకి నిలవడం ద్వారా బీఆర్ఎస్‌ను ఆత్మ రక్షణలో పడవేసింది. కాంగ్రెస్ వ్యూహం ఫలించడంతో పాటు ఖమ్మంలో తుమ్మల తన దైన శైలిలో చక్రం తిప్పడం ద్వారా భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఫలితంగా ఇటు రాజకీయ అనుభవం, సామాజిక సమీకరణాలు కలిసి రావడం వెరసి పెద్దాయనను మరోమారు మంత్రి పదవి వరించింది.



## ఆత్మాభిమానానికి అందలం

ఆత్మాభిమానమే అజెండాగా అధికార పార్టీపై తిరుగుబాటుబావుటా ఎగురవేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో కీలక నేతగా మారిపోయారు. అనేక నిర్బంధాల నడుమ మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీని ఎదురొడ్డి నిలిచిన పొంగులేటి పోరాటం కాంగ్రెస్‌ను విజయ తీరాలకు చేర్చింది. చావో రేవో అన్నట్లుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని తన భుజస్కంధాలపై వేసుకొని ఎన్నికల సమరంలో విజయబావుటా ఎగురవేసిన పొంగులేటిపై ఇంటా బయటా ప్రశంసల వర్షం కురుస్తోంది. శ్రీనివాసరెడ్డి కృషికి ఫలితంగా తొలి మంత్రి వర్గంలోనే చోటు కల్పించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. పొంగులేటి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం తొలిసారి కావడం, ఖమ్మం జిల్లాలో భట్టి, తుమ్మలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడటం, మంత్రి వర్గంలో రెడ్డి సామాజికవర్గం నేతల సంఖ్య అధికంగా ఉండటం వంటి అంశాలు శ్రీనివాసరెడ్డికి ప్రతిబంధకంగా మారినా ఆయన పార్టీ కోసం పోరాడిన తీరు వీటన్నింటిని అధిగమించి మంత్రి వర్గంలో అధిరోహింపజేసింది. సీతారామా ప్రాజెక్టు ద్వారా తమ భూములకు నీళ్లందుతాయని యావత్ ఉమ్మడి జిల్లా రైతాంగం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న సమయంలో ఎంతో కీలకమైన నీటిపారుదల శాఖకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రిగా ఎంపికవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నాయి.





# ఆయుర్వేదంతో అడ్డుకట్ట

కరకగూడెం,ప్రభాతవార్త:

చలివాతావరణంలో ప్రతి ఒక్కరు వివిధ ఇన్‌ఫెక్షన్లకు గురవుతుంటారు.పిల్లల నుంచి వృద్ధుల వరకు అనేక సమస్యలు వెంటాడుతుంటాయి.ఈ కాలంలో వచ్చే ఇన్‌ఫెక్షన్ల నుంచి ఆయుర్వేద చిట్కాలు.మందులతో ఉపశమనం పొంద వచ్చునని కరకగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కుమారస్వామి చెప్పారు.ముఖ్యంగా జలుబు,దగ్గు,తలనొప్పి.జ్వరం,ఒళ్లునొప్పులు,గొంతులో గరగర.గొంతునొప్పి,తదితర సాధారణ సమస్యలు నిత్యం ఇంట్లో ఉపయోగించే పదార్థాలతో చాలా వరకు కట్టడి చేయవచ్చునని చెప్పారు.కొన్ని రకాల ఆయుర్వేద మందులతో వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవచ్చునని వివరించారు.

: జ్వరం,జలుబు,దగ్గు,లాంటి వైరల్ ఇన్‌పెక్షన్లకు అమృత (గుడిచి)ఆకులను దంచి రసాన్ని తీయాలి టీ స్పూన్ చొప్పున మిరియాల పొడిని కలిపి మూడు పూటలా తీసుకోవాలి.ఇలా ఐదురోజులు చేస్తే,జ్వరం గొంతు నొప్పి తగ్గుతాయి.లేదంటే మహాలక్ష్మి విలాసరస్,లక్ష్మి విలాసరస్,మాత్రలు ఉదయం,సాయంత్రం ఒకటి చొప్పున ఐదురోజులపాటు వేసుకుంటే పూర్తిగా ఉపశమనం కలుగుతుంది.

: కఫంతో కూడిన దగ్గు,పొడి దగ్గు ఉంటే కరక్కాయ ముక్కను నోట్లో పెట్టుకొని చప్పరించాలి.లేదంటే ఐదు తులసి ఆకులు,రెండు లవంగాలు,మూడు మిరియాలు కలిపి దంచి ఆ పొడిని తీసుకోవాలి.వీటితోపాటు అడ్డసరం ఆకుల రసం మిరియాలపొడితో టీ స్పూన్‌చొప్పున ఉదయం,సాయంత్రం తీసుకోవాలి.



: కొందరికి గొంతునొప్పి ఎక్కువగా ఉంటుంది.వీరు పాలల్లో 5నుంచి6 గ్రాముల మిరియాల వేసిపొడి 5 రోజులపాటు తాగాలి.దీనితోపాటు అర చెంచా పసుపు వేసి తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది.గొంతు నొప్పితోపాటు జలుబు తగ్గుతుంది.ఎక్కువగా జలుబు ఉంటే లవంగాదివటి మాత్రలు ఉదయం సాయంత్రం ఒకటి చొప్పున చప్పరించాలి.

: చాలా మందికి తల నొప్పి ఎక్కువగా ఉంటుంది.ఇలాంటి వారు శొంఠి అరగదీసి రెండు కణతలకు పూసుకోవాలి.ఉదయం సాయంత్రం ఇలా చేస్తే ఉపశమనం పొందవచ్చు.ఎక్కువ తలనొప్పి ఉంటే సుదర్శనఘనవటి ఆయుర్వేద మాత్రలు మూడు పూటల ఒక్కొక్కటి తీసుకోవాలి.ఇవే కాక త్రిభువనకీర్తి రస్,మృత్యుంజయ రస్‌లల్లో ఏదో ఒక మాత్రలు ఉదయం,సాయంత్రం ఒకటి తీసుకుంటే తలనొప్పితో పాటు గొంతులో మంట ఒళ్లు నొప్పులునీరసం నుంచి ఉపశమనం పొందవచ్చు.

: గొంతు నొప్పితోపాటు గరగర ఉంటే త్రిఫల చూర్ణం టీ స్పూన్ వంతున గ్లాసులోని గోరువెచ్చటి నీటిలో వేసి ఉదయం,సాయంత్రం పుక్కిలిత్తే తగ్గు ముఖం పడతాయి. : ఈ కాలంలో ఇన్‌ఫెక్షన్లకు అడ్డు కట్ట వేయాలంటే వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలి.గుడిచి,అశ్వగంధ,శతావరి చూర్ణాలు మూడింటిని కలిపి సమపాల్లలో కలిపి టీస్పూన్ వంతున ఉదయం,సాయంత్రం తీసుకోవాలి.

: జ్వరం,జలుబు,దగ్గు ఉంటే పుదీనా ఆకు రసం ఉదయం,సాయంతం టీస్పూన్ చొప్పున తీసుకోవాలి.దీంతో పాటు ఒక లవంగాన్ని చప్పరిస్తే జలుబు,దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది..

## తెలంగాణ రాష్ట్ర హోం శాఖ మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

– హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు,అభిమానులు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించి అధికారంలోకి రావడానికి కావలసిన పూర్తి మెజార్టీ సాధించడ ం, అలాగే హుజూర్‌నగర్ నుంచి మాజీ టిపిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి 44,888 ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం కాంగ్రెస్‌పార్టీ నాయ కుల్లో, అభిమానుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.6సార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి ఎంపిగా విజయం సాధించి ఓటమి ఎరుగని నేతగా హుజూర్‌నగర్,కోదాడ ప్రాంతాల అభివృద్ధికోసం కృషి చేసిన వ్యక్తిగా ఈ ప్రాంత ప్రజల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై అభిమానులు, నాయకులలో ఎనలేని ప్రేమ, అభిమానం ఉన్నాయి.అంతేగాకుండా గురువారం హైద్రాబాద్‌లోని ఎల్.బి.స్టేడియంలో రాష్ట్ర గవర్నర్ తమిళసై ముఖ్యమం త్రిగా రేవంత్ రెడ్డితోపాటు 11మంది మం త్రులతో పాటు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హోం మంత్రిగా



ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.దీంతో ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులు,అభిమానులు,ప్రజల అభిమానాలకు అంతులేకుండా పోయింది. ఉత్తమ్‌కుమార్ రెడ్డిని మంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం నియమించడంతో జిల్లాలోనే హుజూర్ నగర్, కోదాడ ప్రాంతాలుఇంకా అభివృద్ధిలో దూసుకు పోతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గురువారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోల్పో యిన అభివృద్ధి, పెండింగ్ పనులు పూర్తవుతాయని ఈప్రాంత నాయకులు భావిస్తున్నారు. హర్షం వ్యక్తం చేసిన నాయకుల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్‌ముఖ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,సీనియర్ నాయకులు ఎరగాని నాగన్న,అల్లం ప్రభాకర్‌రెడ్డి,సాముల శివారెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఆదెర్లశ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి ముడెం గోపిరెడ్డి, ఎండి.నిజాముద్దీన్, ఈడ్పుగంటి సుబ్బారావు,దొంగరి వెంకటేశ్వర్లు, కుందూరు శ్రీనివాసరెడ్డి,రెక్కల ఆదినారాయణ రెడ్డి గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కె.సైదామే స్త్రీ, అజీజ్‌పాషా, కౌన్సిలర్లు కస్తాల శ్రావణ్‌కుమార్, కోతి సంపత్ రెడ్డి, వేముల వరలక్ష్మి నాగరాజు, వెలిదండ సరిత వీరారెడ్డి,కారింగుల విజయ వెంకటేశ్వర్లు, అమరబోయిన సతీష్,వీర్లపాటి గాయత్రి భాస్కర్, ఎడ్ల విజయ్,కడియాల రామకృష్ణ, కోలపూడి యోహాన్,సుంకరి శివరాం యాదవ్, కుక్కడపు మహేష్, వెంకటరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## స్త్రీ శిశు సంక్షేమంపై అంగన్‌వాడీలు దృష్టిసారించాలి

–జిల్లా స్త్రీ,శిశుసంక్షేమ అధికారిణి కృష్ణవేణి

మిర్యాలగూడ, డిసెంబర్ 7 ప్రభాతవార్త

స్త్రీశిశు సంక్షేమంపై అంగన్‌వాడీలు దృష్టిసారించాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం పట్టణంలోని వాసవిభవన్లో సిడిపిఓ మమత అధ్వర్యంలో మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని నిర్వహించిన టీచర్స్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మహిళా సాధికారతలో భాగంగా గర్భిణీలు లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలకు పాల్పడకుండా అవగాహన కల్పించాలన్నారు.

బాలికల లింగ నిష్పత్తి పెరుగుదలకు ప్రోత్సా హించాలని కోరారు. బాలికలపై అఘాయిత్యాల నివారణ, తల్లిదండ్రులు లేని పిల్లలను కేజీబిలు లేదా బాలసాధనంలో చేర్పించాలని కోరారు. మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణ, హెల్ప్‌లైన్ నెంబర్ల గురించి మహిళలకు తెలియపర్చాలన్నారు. కిశోర బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు అందే ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. మహిళ రక్షణ చర్యలపై అవగాహన కల్పించలన్నారు.

ఈ కార్యక్రమంలో డిహెచ్‌ఈడబ్ల్యూ సునిత, పోషణ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ సతీష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రేవతి, లీలాకుమారి, మాధవి, రాధిక, నజీమా, పద్మ, సుశీల, జ్యోతి, సైదమ్మ, కవిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ఎంపిడీవో కార్యాలయంలో అగ్నిప్రమాదం

-అదుపు చేసిన ఫైర్ సిబ్బంది

-సందర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల ఎంపిడీవో కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంబవించింది. ఉదయాన్నే అది గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా హుటాహుటిన ఎంపిడీవో కార్యాలయానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అనంతరం పట్టణ సీఐ నాగరాజురెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదం జరిగిన కారణాలను ఎంపిడీవో కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఎంపిడీవో కార్యాలయానికి చేరుకుని సందర్శించారు. దగ్ధమైన ఫైళ్లలను, పర్నిచర్‌ను పరిశీలించారు. స్థానిక ఎంపిడీవో కార్యాలయం అధికారులు జరిగిన నష్టంపై నివేదిక అందించాలని, నివేదను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## భద్రాచలం ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే తాటి

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం శాసన సభ్యుడిగా ఎన్నికైన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకటరావుని గురువారం భద్రాచలంలోని వారి నివాసంలో మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని శాలువాతో సత్కరించి అభినందించారు.



## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: తహశీల్దార్ షేక్ జమీరొద్దిన్

మాడ్గులపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:

మాడ్గులపల్లి మండలం పాములపాడు, చిరుమర్తి, ఆగామోత్కూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశీల్దార్ షేక్ జమీరొద్దిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం, నిల్వ ఉన్న ధాన్యం తదితర వివరాలను ఐకెపి సిబ్బందిని అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే కాంటాలు వేసి ఎప్పటికప్పుడు మిల్లులకు ఎగుమతి చేయాలని కోరారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం షేక్ నిజామోద్దీన్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అక్తర్‌ఆలీ, సిసి నాగయ్యతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# జేవీఆర్ ఓసీలో నీట మునిగిన డ్రిల్ మిషన్, పంపులు

అధికారుల నిర్లక్ష్యం, లక్షలలో సంస్థకు నష్టం

**సత్తుపల్లి, డిసెంబర్ 07, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంగా గత రెండు రోజులపాటు ఎడతెరపిలేకుండా కురిసిన వర్షాలకు సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్ కాస్టుకు నీరు చేరడంతో ఎంతో విలువైన డ్రిల్లింగ్ మిషన్, పంపులు నీట మునిగి అధికారుల నిర్లక్ష్యం మూలంగా సింగరేణి సంస్థకు లక్షలాది రూపాయల నష్టం వాటిల్లినట్లు కార్మికుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. సోమ, మంగళవారాలలో రెండు రోజుల పాటు మీచౌంగ్ తుఫాను వల్ల సత్తుపల్లిలో 160.మి. మీటర్ల వర్షపాతం నమోదు కాగా, ఓపెన్ కాస్టులో వర్షపు నీరు అదికంగా చేరింది. ఓసీలలో బొగ్గు వెలికి తీయడానికి రంధ్రాలు వేసే ఈ డ్రిల్లింగ్ మిషన్ దాదాపు 8 అడుగులనీటిలో మునిగి ఈ యంత్రం రెండు రోజుల నుండి నీటిలో



ఉండటంత యంత్రం దెబ్బతిని సంస్థకు లక్షలాది రూపాయాల నష్టం జరిగిందని కార్మికుల నుండి వాదనలు వినిపిస్తున్నాయి. అలాగే ఓసీలో చేరిన నీటిని మోటారు పంపుల ద్వారా బయటకు తీసే యంత్రాలు కూడా నీటిలో మునిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. తుఫాను ప్రభావం గురించి వాతవరణ శాఖ ముందు నుండే హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు విలువైన యంత్రాలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకొని ఒడ్డున పెట్టాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారని, ఈ యంత్రాల నష్టానికి ఎవరు బాధ్యులనే ఆరోపణలువస్తున్నాయి. ఓసీలో పనిచేసే చిన్నపాటి ఉద్యోగులు, కార్మికులు చిన్నపాటి తప్పిదాలు చేస్తే సస్పెండ్ చేయడం, నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. మరి ఓసీలలో అధికారుల నిర్లక్ష్యం వల్ల యంత్రాలు దెబ్బతిని సంస్థకు లక్షల్లో నష్టం వాటిల్లితే యాజామాన్యం అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి తప్పిదాలు భవిష్యత్‌లో జరగకుండా చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## రేవంత్ రెడ్డికి వికలాంగుల సంఘం శుభాకాంక్షలు

**బోనకల్, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రానికి 2వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనుమల రేవంత్ రెడ్డికి, మధిర గడ్డపై వరుసగా నాలుగు సార్లు అఖండ విజయం సాధించి తెలంగాణ రాష్ట్రానికి డిప్యూటీ సీఎంగా ఎన్నికైన మల్లు భట్టి విక్రమార్కకి బోనకల్ మండల వికలాంగుల సామాజిక వర్గం తరుపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు సంఘం అధ్యక్షులు షేక్ ముస్తఫా తెలిపారు. వికలాంగులు సంఘం మండలాధ్యక్షుడు షేక్ ముస్తాఫా మాట్లాడుతూ ఎన్నికల మేనిఫేస్టోలో వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెలకు రూ.6వేల పెన్షన్, వికలాంగుల చట్టం అమలు, ఉద్యోగం నియమాకాల్లో రిజర్వేషన్ చట్టం, బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు దళిత బంధు తరహాలో వికలాంగుల బంధు కూడా అమలయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సంద్ర భూపతి, కార్యదర్శి ప్రసాద్, పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

## నేల వాలిన మిర్చి పంట



**కల్లూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని వెన్నవల్లి, తెలగవరం, మర్లపాడు, చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, ముచ్చవరం, పేరువంచ, దారుకా బంజర్ తదితర గ్రామాలలో మిచౌంగ్ తుఫాన్‌తో నేలవాలి దెబ్బ తినడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని 2500 ఎకరాల్లో మిర్చి పంటను సుమారు 600 మంది రైతులు సాగు చేస్తున్నారు. దీనికి గాను మరో వారం రోజుల్లో మొదటి కోత చేతికొచ్చే దశలో తుఫాన్‌కు నేల వాలటం వలన రైతులకు తీవ్ర నష్టం కలిగింది. ఒక్కో ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టి చేతికొచ్చిన దశలో నేలపాలు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమమై ఉద్యానవన శాఖ అధికారులు సర్వేలు చేసి, ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు సమాచారం.

## కారు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



**కల్లూరు, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు, లింగాల మధ్యలో కారు అదుపు తప్పి విద్యుత్ స్థంభానికి ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. చెన్నూరు నుంచి కల్లూరు వైపు వస్తున్న కారు మధ్యలో అదుపు తప్పి విద్యుత్ స్థంభానికి ఢీకొట్టడంతో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులకు గాయం కావడంతో కల్లూరు ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. అయితే విద్యుత్ స్థంభం నేల వాలింది. దానికి విద్యుత్ తీగలు లేనందున పెద్ద ప్రమాదం తప్పింది.

## ఓంసార్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ ప్రారంభం

**పాలకుర్తి, డిసెంబరు 7 ప్రభాతవార్త :**

పాలకుర్తి మండలకేంద్రంలో మండలకేంద్రానికి చెందిన స్త్రీల ప్రముఖ సీనియర్ వైద్యనిపుణురాలు డాక్టర్ అవిరినేని అపర్ణ నూతనంగా ఏర్పాటు చేసిన ఓంసార్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ముఖ్య అతిథులుగా డాక్టర్ పర్చ కోదండ రామారావు, తిరుమల మెడికేర్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్, డాక్టర్ పర్చ అంజనీదేవి కళ్యాణి హాస్పటల్ ఎండి హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎస్ఐ తాళ్ల శ్రీకాంత్, సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తదితరు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థి ఆత్మహత్య

**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:**



తల్లి మందలించిందని క్షణికావేశంలో 10వ తరగతి చదువుతున్న బాలుడు ఉరివేసుకున్న ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణానికి చెందిన మంచాల అక్షయ్(15) వీడియో గేమ్స్ ఆడుతుండగా తల్లి మందలించింది. దీంతో మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంభీకులు గమనించే పాటికి మరణించాడు. పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పొంగులేటి, తుమ్మలకు మంత్రి వర్గంలో చోటు పట్ల హర్షం

**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటులో ఖమ్మం జిల్లాకు చెందిన భట్టి విక్రమార్కకు ఉప ముఖ్యమంత్రిగా, మంత్రులుగా తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మంత్రివర్గంలో



స్థానం కల్పించడం పట్ల కామేపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, అనుబంధ సంఘాల బాధ్యులు గురువారం హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ఈ మంత్రివర్గంలో ఖమ్మంకు చెందిన ముగ్గురికి స్థానం లభించడంతో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.కాగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య,రాంరెడ్డి జగన్నాధరెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,షేక్‌షత్తే అహ్మద్, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావ్‌సింగ్,ఆలోత్ శివ,మోహన్,మాలోత్ ప్రేమ్‌కుమార్, గుగులోత్ చంటి ఉన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :**

చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన బర్లగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.ధారావత్ వాలి (48) మానసిక పరిస్థితి బాగుగా లేకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నాన్నికి పాల్పడింది.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం 108లో ఖమ్మం వైద్యశాలకు తరలించగా పొందుతూ మృతి చెందింది.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతురాలి కుమారుడు సురేష్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ సారధ్యంలో హెడ్ కానిస్టేబుల్ జె.రవికేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గురువారం తెలిపారు.

## కరాటేలో జాతీయ స్థాయికి ఎంపికైన బాల భారతి విద్యార్థి



**తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

ఈ నెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు నల్గొండలో ఇండోర్ స్టేడియంలో జరిగిన తెలంగాణ (స్టేట్ స్కూల్ గేమ్స్) కరాటే పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో స్థానిక బాలభారతి విద్యాలయానికి చెందిన కటికి నిఖిత రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి (గోల్డ్ మెడల్) సాధించి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా నిఖితను ఎంఈఓ దామోదర ప్రసాద్, కెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, కరాటే మాస్టర్ బాబు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## జిల్లా మంత్రులను కలసిన తల్లాడ మండల నేతలు



**తల్లాడ, డిసెంబర్ 07, ప్రభాతవార్త**

జిల్లాకు చెందిన మంత్రులను తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైద్రాబాద్‌లో జరిగిన




కార్యక్రమంలో మండలానికి చెందిన గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తూము వెంకట నారాయణ, నారపోగు వెంకట్, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, రాయల రాము, మీర్జా మైబు, గణేశుల రవి, పోట్రు శ్రీను, భూక్య నరసింహరావు, గోవిందు శ్రీను, ఎముకపాటి అప్పారావులు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులను కలిసి శుభాకాంక్షలు తెలపగా తుమ్మలపల్లి రమేష్ గిరిజన శాఖా మంత్రి దినసరి సీతక్కను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


# ఆదమరిస్తే అంతే సంగతి ...!-భక్తులారా జర భద్రం ..!

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి నిత్యం వేలాది మంది భక్తులకు ద్విచక్రవాహనాలలో, కార్లలో వస్తుంటారు. శ్రీస్వామి వారి దర్శనానంతరం తన్మయానందంతో వెళ్తూ ఆదమరిస్తే గొయ్యి వలన కింద పడక తప్పదంటూ కొందరు భక్తులు,స్థానికులు పేర్కొంటున్నారు. వివరాలలోకి వెళితే భద్రాద్రి రామయ్యకు దర్శించుకుని తిరుగు ప్రయాణంలో మైథిలాస్టేడియంకు, ఒం శాంతి సత్రం మధ్య గల వీధిలోకి వెళ్ళే ప్రధాన కేంద్రంలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. నిత్యం భద్రాద్రి రాముని దర్శనం నిమిత్తం వచ్చే భక్తులు ఈ రహదారుల వెంబడే రాములోరి దర్శనానంతరం వెళ్ళాల్సి ఉంటుంది. అలాంటి రహదారులు ప్రస్తుతం అధ్వానంగా మారి ప్రమాదభరితంగా తయారయ్యాయి.



రహదారులపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడడం ఆ గుంతల కింద డ్రైనేజీలు ఉండడంతో ప్రమాదసంభవిస్తే ప్రాణాలు హరి అనే పరిస్థితి నెలకొంది. వర్షాలు పడినప్పుడు వర్షపు నీరు నిల్వ అయితే గుంత కనపడక వాహనదారులు గోతిలో దిగబడి ప్రమాదం సంభవించే అవకాశం సైతం లేకపోలేదు. ఓ వైపు వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు దగ్గర పడుతున్న తరుణంలో రామాలయం పరిసరాల్లో రహదారులు ప్రమాదభరితంగా తయారవ్వడంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం



ఉంది. లేదంటే రాములోరి దర్శనం నిమిత్తం వచ్చే భక్తులు ప్రమాదాల భారిన పడే అవకాశం ఉంటుంది. ఎన్నికల హడావుడి పేరుతో ఇంత కాలం ఈ సమస్యపై అధికారులు స్పందించకుండా దాట వేసిన పరిస్థితి నెలకొంది. వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకోనైనా తక్షణమే అధికారులు ప్రమాదభరితంగా ఉన్న రహదారులపై దృష్టి పెట్టి వెంటనే మరమ్మత్తులు చేయించాలని భక్తులు కోరుతున్నారు.

# మిషన్ భగీరథ నీటిని వెంటనే సరఫరా చేయాలి

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలోని లింగాపురం, పాండు గుంపెనగూడం, తేగడ, కలివేరు పలు గ్రామాలలో గత 10 రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. మిషన్ భగీరథ నీళ్ల రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్రాగడానికి కూడా నీరు లేక నానా ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, అవి రాకపోయిన పట్టించుకునే పరిస్థితిల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు లేరని వారు



ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు వెంటనే జోక్యం చేసుకొని వెంటనే మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అసలు మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడానికి అంతరాయం ఏమిటి అనేది అధికారులు తెలియజేయకపోవడం దుర్మార్గమైన పరిస్థితి అని, ప్రజలు ఇబ్బంది పడుతున్నా అధికారులు నిమ్మకు నీరు పట్టినట్టుగా ఎందుకు అలా ఉంటున్నారని, ఇప్పటికైనా తక్షనమే మిషన్ భగీరథ నీళ్లు వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, లేనియెడల సీపీఐ(ఎంఎల్) నీలమద్రాక్ష ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వం మారిందన్న ఈ మిషన్ భగీరథ నీళ్లు ఆఫ్ చేశారని, తక్షణమే నీళ్ల సమస్య పరిష్కరించాలని న్యూడెమోక్రసీగా హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ మండల నాయకులు కనితి భాను, ప్రకాష్, పివైఎల్ మండల నాయకులు సిరిగిడి నరేష్, కొండలరావు, సాల్మన్‌రాజు, ప్రవీణ్, ప్రసాద్, సతీష్, సత్యనారాయణ, రామారావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాలగ్రామమూర్తికు కల్పవృక్షం పీఠం వితరణ

**-వితరణ చేసిన కరీంనగర్ వాసులు**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

కల్పవృక్ష సాలగ్రామ ఆశ్రమ ప్రారంభోత్సవ వేడుకలలో భాగంగా గురువారం భద్రాచలం పురవీధులలో మేళ తాళాలతో ఊరేగింపుగా కరీంనగర్ నుండి వచ్చిన భక్త బృందం కల్పవృక్ష నారసింహ సాలగ్రామమూర్తికి పట్టు వస్త్రాల భజన బృందం వారు కల్పవృక్ష నారసింహ మూర్తికి కల్పవృక్షం పీఠాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణచైతన్య స్వామి మాట్లాడుతూ.. భద్రాద్రి పుణ్యక్షేత్రంలో గోవును గోవిందున్ని ఏకకాలంలో



దర్శించి తరించాలనే సంకల్పంతో గో గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అలానే గత 750 సంవత్సరాల నుండి తరతరాలుగా పూజలందుకుంటూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ఉన్న శ్రీ కల్పవృక్ష నారసింహ సాలగ్రామాన్ని భక్తుల సందర్శనార్థం ఉంచనున్నట్లు తెలియజేశారు. నిజంగా మన భద్రగిరిలో ఇంత చక్కని ఆశ్రమం నిర్మాణం చేయడం ఎంతో ఆనందదాయకమని భద్రాద్రి వాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. భక్తులు భజనలు కీర్తనలతో భద్రాద్రి పురవీధులన్ని పులకించేలా తన్మయత్వంతో వచ్చి ఎంతో ఆనందంగా స్వామివారికి జరిగే విశేష పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి, శ్రీధర్ స్వామి, నృసింహా భక్త కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# త్రివేణి స్కూల్ విద్యార్థికి మండల స్థాయిలో ప్రథమ బహుమతి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:

ఈ నెల 3వ తారీఖున భద్రాచల మండలంలో గీతా జయంతి సందర్భంగా ప్రఖండ స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు అన్ని పాఠశాల విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల విద్యార్థి గణేష్ కార్తికేయకు ప్రథమ బహుమతి లభించింది. ఈ విద్యార్థి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగాల మంజుల మాట్లాడుతూ.. ఇంత చిన్న వయసులోనే నాలుగో తరగతి చదువుతున్న గణేష్ కార్తికేయ భగవద్గీత కంఠస్థ పోటీలను క్షుణ్ణంగా అధిగమించగలిగినందుకు విద్యార్థిని అభినందించారు. అదేవిధంగా ఈ విద్యార్థి



ప్రథమ బహుమతి సంపాదించడానికి సహకరించిన తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకాడమిక్ ఇన్చార్జి నరేష్, క్యాంపస్



ఇన్చార్జ్ సందీప్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.




# సీపీయం నాయకుడు కొమురం మృతి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు పాత నారాయణరావుపేట గ్రామానికి చెందిన కొమురం వెంకటేశ్వర్లు (52) అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. అతని మృతదేహాన్ని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చావెంకటేశ్వర్లు యలమంచి రవికుమార్, కారం పుల్లయ్యలు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కొమరం వెంకటేశ్వర్లు మృతి సీపీయం పార్టీకు తీరని లోటని, సీపీయం పార్టీ చేసిన అనేక పోరాటాల్లో పాల్గొని ఏజెన్సీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాల్లో పాల్గొని వ్యక్తి అని కొనియాడారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కూరం వీరభద్రం, సరియం ప్రసాద్, టీ.తిరుపతిరావు, పెనుబల్లి ప్రసాద్, కొమురం వీర్రాజు, సోందె అర్జున్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులకు శిక్షణ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం విద్యావనరుల కేంద్రం ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యూడీఐఎస్ఈ +పై గురువారం శిక్షణ నిర్వహించారు. దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో యూడీఐఎస్ఈ + అవగాహన కల్పిస్తూ డేటా మరియు ఎఫ్ఆర్ఎస్ (ముఖ గుర్తింపు)ఆన్‌లైన్ నమోదు గురించి శిక్షణ ఇచ్చారు. విద్యార్థుల నమోదు, హాజరు పరీక్ష వివరాలు, పాఠశాల వివరాలు, టాయిలెట్స్, వంట మొదలగు మౌళిక వసతుల వివరాలు తెలియజేయుటకు శిక్షణను ఇచ్చారు. ఈడీఐఎస్ఈ + వలన పాఠశాలలకు కావాల్సిన వసతులు, రూమ్‌లు, టాయిలెట్‌లు, వంటగదులు, మంజూరు అవుతాయని, యూనిఫాం, టెక్స్ట్ పుస్తకాలు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, రాగిజావ, సీఎం బ్రేక్‌ఫాస్ట్ తదితర అంశాల వివరాలు, దివ్యాంగుల పిల్లలకు మెటీరియల్ అందించుట తదితర ఉపయోగాలు ఉంటాయని శిక్షణలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఏ.జే.ప్రభాకర్, ఎం.ఐ.ఎస్.కో.ఆర్డినేటర్ ఆశీర్వాదం, పలువురు సీఆర్‌పీలు, హెచ్ఎంఎస్‌లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


# సాయి మందిరంలో కార్తీకమాస అన్నదానం

భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబా వారికి అభిషేకం అర్చన జరిపారు. నూతన వస్త్రాలు అలంకరించి హారతి పాడారు. భద్రాచలం వాస్తవ్యులు చిన్నాల నారాయణ లక్ష్మీ దంపతులు అన్నదానం జరిపారు. వారి కుమారుడు కోడలను ఆలయ కోశాధికారి కుంచాల రమేష్ శాలువాతో సత్కరించి బాబా వారి మెమొంటో అందించారు. స్వాములు, భక్తులు 2200 మంది అన్నదానంలో పాల్గొన్నారని ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు.

## ఎమ్మెల్యే డా. వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖులు



భద్రాచలం, ప్రభాతవార్త : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది మొదటిసారిగా భద్రాచలం విచ్చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును గురువారం పట్టణ ప్రముఖులు, ప్రముఖ వైద్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. కలిసిన వారిలో దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీడీవో ముత్యాలరావు, చర్ల పీఏసీఎస్ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, భద్రాచలం వ్యవసాయాధికారి అనిల్, సెయింట్ ఫాల్స్ విద్యాసంస్థ అధినేత కే.అబ్రహాం, ప్రముఖ వైద్యురాలు అలీనాశాంతి బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్ష, కార్యదర్శులు అరికెల్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, నాయకులు నక్కా ప్రసాద్, మండల కమిటీ నాయకులు, నిఖిల్ హస్పిటల్ వైద్యులు, స్టాఫ్ రమేష్, సిబ్బంది, పలు ఆదివాసీ సంఘ నాయకులు, పట్టణ ప్రముఖులు ఉన్నారు.





# మెరుగైన పాలన అందిస్తాం



ప్రభాతవార్త, నల్లగొండ : తెలంగాణ రాష్ట్ర మూడో ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూపుదిద్దుకుంది. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో నల్లగొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం పురపాలక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారోత్వవంను చేపట్టారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో అత్యంత ప్రజాదారణ పొందిన వ్యక్తి.నల్లగొండ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ బలమైన నాయకత్వంలో అనునిత్యం ప్రజలకు తోడుగా ఉంటూ అనునిత్యం పేద ప్రజల కోసం పరితపించే నాయకుడు. నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకొచ్చి కాంగ్రెస్ కంచుకోటగా నిలపారు. గతంలో కమ్యూనిస్టుల కంచుకోటను కాంగ్రెస్ కంచుకోటగా రూపుదిద్దారు.

**కుటుంబ నేపథ్యం ..**

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 1963, మే 23న జన్మించాడు బ్రాహ్మణవెల్లంల గ్రామం, నార్కట్‌పల్లి మండలం నల్లగొండ జిల్లా. తల్లిదండ్రులు కోమటిరెడ్డి పాపిరెడ్డి, సుశీలమ్మ, ఐదుగురు సోదరులు, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. సతీమణి సబితరెడ్డి, కూతురు శ్రీనిధిరెడ్డి, అల్లుడు ప్రవీణ్‌రెడ్డిలు. ఈయన విద్యాభ్యాసం బీ.టెక్(బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్).

**రాజకీయ రంగ ప్రవేశం**

విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా, యువజన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీకి కీలకంగా పనిచేశారు. 1991 నుండి చురుకైన పాత్ర పోషించారు. 1999లో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్ సాధించి శాసనసభకు ఎన్నికయ్యారు. వరుసగా 1999,2004,2009,2014,2023 ఎన్నికల్లో విజయం సాదించారు. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, రోశయ్యల మంత్రివర్గంలో ఐటీ, యువజన సర్వీసుల శాఖ, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో మౌళిక వసతులు, పెట్టుబడులు, రేవుల శాఖ మంత్రిగా కొనసాగారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో 2011 అక్టోబర్ నెలలో తన మంత్రి పదవిని త్యాగం చేశారు. 2018లో కంచర్ల భూపాల్‌రెడ్డిపై అతి తక్కువ మెజార్టీతో ఓటమి చెందారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసి బూర నర్సయ్యగౌడ్‌పై విజయం సాధించారు. 2022, ఏప్రిల్ 10న కాంగ్రెస్ అధిష్టానం 2023లో జరిగే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్‌గా నియమించింది. 2023 నవంబర్ 30న జరిగిన శాసనసభ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిపై 54,342 ఓట్ల మెజార్టీతో ఐదవ సారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ విముక్తి కోసం 2003లో జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో 11 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు.

# సూర్యాపేట జిల్లాకు కీలక మంత్రి పదవి

ప్రభాతవార్త, సూర్యాపేట : రాష్ట్ర మంత్రి వర్గంలో ఊహించినట్లుగానే సూర్యాపేట జిల్లాకు కీలక మంత్రి పదవి కేటాయించారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి హోం శాఖను ఇచ్చారు. దీంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మొదటి నుండి ఉత్తమ్‌కు కీలక పదవి వస్తుందని పార్టీ శ్రేణులంతా భావించారు. 1994లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. నాటి నుండి పార్టీని అంటిపెట్టుకుని ఎమ్మెల్యే, మంత్రి, టిపిసిసి అధ్యక్షుడిగా పలు పదవులను నిర్వహించి ప్రజల, కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి త ల్లిదండ్రులు నలమాద పురుషోత్తంరెడ్డి, ఉషాదేవి. భార్య పద్మావతిరెడ్డి. ఆమె కోదాడ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 1962, జూన్ 20న తాటిపాముల గ్రామం, తొండ తిరుమలగిరి మండలం, సూర్యాపేట జిల్లాలో జన్మించారు. నేషనల్ డిఫెన్స్ నుండి గ్రాడ్యుయేట్ అకాడమీ పొందారు. సీనియర్ కమర్షియల్ పైలెట్ హోల్డ్ర్ లైసెన్స్, ఐఎఫ్‌లో ఫైటర్ పైలెట్‌గా పనిచేశారు. ఫ్రంట్ లైన్ ఫైటర్ స్క్వాడ్రన్‌లలో ఎంఐజి–21, ఎంఐజి – 23, విమానాలను నడిపారు. పాకి స్తాన్‌లో భారత వైమానిక దళంలో పనిచేశారు. భారత రాష్ట్రపతి భవన్‌లో కంట్రోలర్‌గా పనిచేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఉన్నతమైన పదవిని నిర్వహిస్తూ రాజీనామా చేసి 1994లో కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1994లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో కోదాడ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009, 2014, 2018, 2023లలో హుజూర్‌నగర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018లో హుజూర్‌నగర్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది ఆ




తరువాత రాజీనామా చేసి నల్లగొండ ఎంపిగా గెలుపొందారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2019లో నల్లగొండ నుండి ఎంపిగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 610 జీవో చైర్మన్‌గా, కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం టిపిసిసి అధ్యక్షుడిగా నియామకమై ఏడు సంవత్సరాల పాటు పనిచేశారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త: మిచాంగ్ తుఫానుతో కురిసిన వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రసాద్, ఎన్డీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వర్‌రావు, జిల్లా గౌని నాగేశ్వర్‌రావు, యాకన్న అన్నారు. మండలంలోని మర్రిగూడెం, పోలారం పంచాయతీల్లో వర్షంతో అల్లకల్లోలమైన పంటపొలాలను గురువారం పరిశీలించారు. అనంతరం గ్రామాల్లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షంతో రైతులు చెమటోడ్చి పండించిన పటలు నీట మునిగాయని రైతులకు కనీసం పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే అవకాశం లేకుండా తుఫాను భీభత్సం సృష్టించిందన్నారు. అప్పులు తెచ్చిమరీ రైతులు పంటలను సాగుచేసుకుంటే నేడు రైతులకు వర్షం రూపంలో కన్నీరే మిగిలిందన్నారు. వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి వర్షం వల్ల నష్టపోయిన పంటలను వెంటనే సర్వే నిర్వహించి ప్రభుత్వం ద్వారా ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంలో అధికంగా సాగుచేసిన వరి, మిర్చి, మొక్కజొన్న, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.నర్సింహారావు, చింత ఉదయ్, పూనెం కోటయ్య, కాంతారావు, సీతారాములు, పోలారం సర్పంచ్ వాంకుడోతు సరోజన, మంగీలాల్, తారాచంద్, భిక్షం, రాంబాబు, భావుసింగ్, వెంకన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ -3 కాలువపై అక్రమ కట్టడాలు తొలగించాలని నోటీస్‌లు జారీ



నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 7 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణం నడిబొడ్డున ప్రవహిస్తున్న ఆర్ -3 కాలువపై అ క్రమణలు తొలగించాలని గురువారం ఎన్ఎస్‌పి సిబ్బంది పలువురికి నోటీసులు అందజేశారు.జాన్‌పహాడ్ మేజర్ కాలువకు అనుబంధంగా ఉన్న ఆర్ -3 కాలువ నేరేడుచర్ల నడిబొడ్డునుండి ముత్యాలమ్మకుంట, పులగంబండతండా, మూసిఒడ్డుతండా వరకు ప్రవహిస్తూ సుమారు 3,800 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది.ఈ కాలువ ఆధునీకరణ కోసం నిధులు మంజూరు కావడంతో అ క్రమ నిర్మాణాల తొలగింపుకు అధికారులు మార్కింగ్ వేశారు.న్యూ అరవింద డిగ్రీ కళాశాలవరకు కాలువ మద్యనుండి ఇరువైపులా 44అడుగుల మేర విస్తరణ చే పట్టడానికి అధికారులు మార్కింగ్ వేశారు.అక్కడ నుండి బోడయ్యగూడ వరకు కాలువ మద్యనుండి 38 అడుగుల మేరకు అక్కడ నుంచి కాలువ చివరి వరకు కాలువ మద్యనుండి 33 అడుగుల మేరకు ఆక్రమణలు తొలగించి విస్తరణ పనులు చేపట్టాలని నోటీసులు జారీ చేశారు.నేరేడుచర్లలో ఆర్–3 కాలువపై చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుకుంటున్నారు.ఈ ఆక్రమణలు తొలగిస్తే తాము జీవనోపాధి కోల్పోతామని తమకు వా య్యపారాలకు అనువైనస్థలాన్ని చూపించాలని పలువురు కోరుతున్నారు.ఎన్ఎస్‌పి డిఇ అమరేందర్‌రెడ్డి ఈ విషయమై మాటా ్లడుతూ ఈ కాలువఆధునీకరణకు ప్రభుత్వం నిధులుమంజూరు చేసిందని ఆక్రమణల తొలగింపుకు గతంలోనే మార్కింగ్ వేశామని నేడు నోటీస్‌లు జారీ చేసినందున గడువు తేదీలోపు స్వచ్ఛందంగా తొలగించి సహకరించాలని కోరుతున్నారు.

## హుండీ ఆదాయం రూ.2,38,46,282

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ పరిధిలోని కొండ క్రింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆలయ అధికారులు స్వామివారి 28 రోజుల హుండి ఆదాయాన్ని లెక్కించారు. 28 రోజుల ఆదాయం రూ.2,38,46,282(రెండు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల నలబై ఆరు వేల రెండు వందల ఎనబై రెండు రూపాయలు) సమకూరిందని వెల్లడించారు.




# పంటనష్టంపై సమగ్ర సర్వే చేపట్టాలి

**- నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి: ముత్యాల**

పాల్వంచ రూరల్, డిసెంబర్ 7 – ప్రభాతవార్త:

జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలపై సమగ్ర సర్వే నిర్వహించి జరిగిన నరష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం వ్యవసాయ అధికారులను కోరారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న మిరప, పత్తి, వరి పొలాలను సీపీఐ ప్రతినిధి బృందం సందర్శించి రైతులను వివరాలు అడిగి తెలుసుకునానననరు. అనంతరం ఫోన్ ద్వారా వ్యవసాయ అధికారులకు సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మిరప, పత్తి వరి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు



నష్టపోయారన్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, కోటి నాగేశ్వంరావు, జకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుంగిపోయిన పెనుబల్లి వంతెనను పరిశీలించిన చైర్‌పర్సన్



కొత్తగూడెం, డిసెంబర్ 7 – ప్రభాతవార్త:

మిచౌంగ్ తుఫాన్ కారణంగా పాతకొత్తగూడెం నుంచి పెనుబల్లి వెళ్లే గ్రామం మధ్యలో ఉన్న వంతెన కుంగిపోయింది. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కౌన్సిలర్లతో కలిసి వంతెనను పరిశీలించారు. తాత్కాలిక మరమ్మతులు చేయాల్సిందిగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజలు అవసరమైతే కాలినడకన మాత్రమే వెళ్లాలని, బ్రిడ్జిపై ఎలాంటి వాహనాలు నడపవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, ధర్మరాజు, బండి నరసింహా, రుక్మాంగదర్‌బండారి, ఎంఏ రజాక్, యూసుఫ్‌లు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్**



కొత్తగూడెం, డిసెంబర్ 7 – ప్రభాతవార్త:

జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ డిమాండ్ చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గం చండ్రుగొండ మండలం మద్దుకూరు గ్రామం, అన్నపురెడ్డిపల్లి మండలం కట్టుగూడెం గ్రామాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన వరి పంటను, తడిసిన ధాన్యాన్ని స్థానిక బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అకాల వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని, రైతులు కల్లాల వదనద నిలువ చేసిన ధాన్యం కూడా తడిసిందని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రైతులను కలిసి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతలచెర్వు శ్రీనివాస్, నల్లమోతు రఘుపతిరావు, జల్లారపు శ్రీణివాస్, నరేంద్రబాబు, పైడిపాటి రవీందర్, జంగా సత్యనారాయణరెడినడ, భూక్యా రాంపండు, జతంగి కృష్ణ, బాలకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 7 – ప్రభాతవార్త:

సైబర్ నేరాలు, పిల్లల అక్రమ రవాణా, అపరిచితులతో విద్యార్థులు మరింత అప్రమత్తంగా ఉండాలని షీటీమ్ ఎస్సై రమాదేవి, ఎహెచ్‌టీయూ ఎస్సై శ్రీనివాసరావులు అన్నారు. స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో డీఎస్పీ కృష్ణ, సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ జితేందర్‌ల ఆదేశాల మేరకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులకు రిప్లైలు ఇవ్వవద్దని అన్నారు.

## గుర్తింపు ఎన్నికల్లో బీఎంఎస్‌ను ఆశీర్వదించండి

కొత్తగూడెం, డిసెంబర్ 7 – ప్రభాతవార్త:

నూతన ప్రభుత్వం సింగరేణి సంస్థకు, ట్రాన్స్‌కో, జెన్కోల నుంచి రావాల్సిన రూ.26 వేల కోట్ల బకాయిలను చెల్లించాలని, కొత్త బొగ్గుగనుల కేటాయింపులో తగిన చర్యలు తీసుకోవాలని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్‌నాయక్ అన్నారు. కార్పొరేట్ ప్రధాన ఆస్పత్రిలో గురువారం బీఎంఎస్ గేట్ మీటింగ్ నిర్వహించింది. సింగరేణి సంస్థ ఆర్థిక సంక్షోభవంతో కొట్టుమిట్టాడుతోందని, నూతనంగా ఏర్పడుతున్నటువంటి ప్రభుత్వం సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో నుంచి రావాల్సిన రూ.26 వేల కోట్లను వెంటనే వసూలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, టీ.నరేంద్రబాబు, సంగెం చందర్, లట్టి జగన్‌మోహన్, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, అల్లి ప్రకాష్‌రావు, ఫరీదా సిస్టర్, పుష్పకుమారి పాల్గొన్నారు.


## కాంగ్రెస్ నాయకుల సంబురాలు



లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 7 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు బాణసంచా కాల్చి, మిఠాయిలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పూనెం శ్రీనివాస్, గౌస్ భాయ్, ఆయూబ్ ఖాన్, సర్పంచ్‌లు బండా వెంకటేశ్వర్లు, చింతా రమేష్, తాటి బాలకృష్ణ, నరసింహారావు, కొంపల్లి వీరయ్య, ఉప్పల హేమంత్, జీడి మహేష్, దేవేందర్, కేవీ రెడ్డి, రావు కిరణ్, సూరిబాబు, అంతడుపుల కృష్ణ, షబ్బీర్ భాయ్, ఉబ్బని రాజు, తుంపిరి జ్ఞానిముతనయం తదితరులు పాల్గొన్నారు.

## సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా సంబురాలు




పాల్వంచ, డిసెంబర్ 7 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యకర్తలు బాణసంచాలు కాల్చారు. రేవంత్‌రెడ్డిని అధిష్టానం ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలను గౌరవించడమేనని, అదే విధంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు విశేష కృషి చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భట్టి విక్రమార్క, తుమనమల నాగేశ్వరరావులకు మంత్రి పదవులు దక్కడం జిల్లాకు రానున్న రోజుల్లో అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయితా గంగాధర్, జలీల్, షేక్ చాంద్‌పాషా, ఖాజామియా, కొత్రాజుల విజయ్, సోమయ్య, రాంబాబు, లక్ష్మీరెడ్డి, సుజాత, రేవంత్ యువసేన అధ్యక్షుడు వానపాకుల రాంబాబు, ఇమ్మానుయేల్, మధు, సూర్యకిరణ్, హుస్సేన్ నాయక్‌లు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**



చుంచుపల్లి, డిసెంబర్ 7 – ప్రభాతవార్త:

అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని మూలుగుగూడెం, అంబేద్కర్ నగర్, రాంపూర్ గ్రామాల్లో పర్యటించి అకాల వర్షాలను నష్టపోయిన పంటలను పరిశీలించారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే పంట నష్టపోయిన రైతులను కలిసి వివరాలను తెలుసుకొని నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు అమర్లపుడి అజయ్, పులిచర్ల వెంకటేశ్వర్లు, వేముల మారేశ్వరరావు, వంగా చెన్నారావు, చిల్లపల్లి వెంకటేశ్వరరావు, దోమందలు శంకర్‌లు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



జూలూరుపాడు, డిసెంబర్ 7 – ప్రభాతవార్త:

మిచౌంగ్ తుఫాన్‌కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జూలూరుపాడు మండల కార్యదర్శి బానోత్ ధర్మ డిమాండ్ చేశారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటచేలను గురువారం ఆయన పరిశీలించారు. గత రెండు రోజులుగా అకాల తుఫాన్ కారణంగా మండలంలో వరి, పత్తి, మిరప పంటలు నేలమట్టం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటచేలు చేతికందే సమయంలో తుఫాన్ మూలంగా రైతులు భారీగా నష్టపోయారని అన్నారు. తక్షణమే రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బదావత్ జవహర్‌లాల్, బానోత్ ఈరు, తోటకూరి నరేష్, కొమ్మిన్ని కోటయ్య, బానోత్ లచ్చిరాం, వెంకట్రావ్, బదావత్ సుజాత, బానోత్ చందా, బానోత్ జగదీష్, నునావత్ కుమార్, బదావత్ కల్యాణ్, వాంకుడోత్ బాలాజీ, బానోత్ ధనవంతురావ్, సేవా, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో అదరగొట్టిన విద్యార్థి



కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 7 – ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో నవభారత్ స్కూల్ విద్యార్థి మాన్విక్ ప్రతిభ కనపర్చాడని ప్రిన్సిపాల్, కోచ్‌లు తెలిపారు. హైదరాబాద్‌లోనరి జీహెచ్‌ఎంసీ స్విమ్మింగ్ పూల్‌లో జరిగిన తెలంగాణ సబ్ జూనియర్ వింటర్ స్విమ్మింగ్ పోటీల్లో కొత్తగూడెం బూడిదగడ్డకు చెందిన గంట మాన్విక్ నవభారత్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్నాడు. 50 మీటర్ల బటర్‌ఫ్లై విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎంవీ శ్రీనివాసరెడ్డి, జిల్లా అసోసియేషన్ సెక్రటరీ హనుమంతరాజ్, కోచ్‌లు శామ్యూల్, రాంబాబు, సామంత్, సంధ్యలు అభినందించారు.

# మూడు విప్లవ పార్టీల విలీనం

### -మార్చిలో ఖమ్మంలో యూనిటీ మహాసభ




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: సంస్థల ఐక్యతా చర్చలు జనవరి 2023లో ప్రారంభమయాయని, వాటి కొనసాగింపుగా 2023 నవంబర్ 28, 29,30వ తేదీలలో కలకత్తాలో సమావేశమై మూడు సంస్థల ఐక్యతకు సంబంధించిన విధానాలు పూర్తి చేసుకోవడం జరిగిందని ఐక్యతా సమావేశ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ పి.రంగారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత విప్లవోద్యమమునకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను సమగ్రంగా చర్చించి సిద్ధాంత పరమైన, రాజకీయ, నిర్మాణపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ పంథా నిబంధనావళిని రూపొందించుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుత నిర్దిష్టమైన పరిస్థితులలో మూడు సంస్థలు కలిసి ఒకే పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీగా ఏర్పడాలని భావించామని అన్నారు. భిన్న ఆలోచనలను చర్చించుకొని, ఐక్యతగా, ఒకటిగా నడవాలని నిర్ణయించాయని, ఈ ఐక్యత భారత విప్లవోద్యమ శక్తుల ఐక్యతకు మొదటిమెట్టు కావాలనుకోవడం జరిగిందన్నారు. అఖిల భారత ఐక్యతా మహాసభ(యూనిటి కాన్ఫరెన్స్) 2024 మార్చి 3, 4, 5వ తేదీలలో తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో నిర్వహి స్తామని, మార్చి 3వ తేదీ నాడు భారీ ర్యాలీ నిర్వహించి, అత్యధిక మందితో అతిపెద్ద బహి రంగ సభ నిర్వహించుతామని, ఈ సభలో మూ డు పార్టీల కేంద్ర కమిటీ నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. సభా ప్రాంగణానికి మా అభిమాన నాయకులైన సంతోష్ రాణా, రవన్న పేర్లు పెట్టాలని నిర్ణయించామని, ఈ 2024 మార్చి 4, 5వ తేదీలలో 14 రాష్ట్రాల నుండి ఈ మూడు సంస్థలకు చెందిన 300 మంది ప్రతినిధులు హాజరై పార్టీ కార్యక్రమం, పంథా నిబంధనావళి, రాజకీయ తీర్మానమునకు సంబంధించిన డ్రాఫ్టును ఫైనల్ చేస్తామని, అదే విధంగా ఉమ్మడిగా పార్టీ పేరును, కేంద్ర కమిటీని నిర్ణయిస్తామని, ఈ సమావేశ మందిరానికి మా అభిమాన నాయకులైన భాస్కర్ నంది, డి.వి.కె.ల పేర్లను, అలానే వేదికకు యువ నాయకులైన షర్మిష్ఠ, శివరామ్ పేర్లు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. ఈ ఐక్యతా సమావేశాలు విజయవంతం చేయుటకు వీలుగా పి.రంగారావు కన్వీనర్ 12 మంది సభ్యులు గల ఐక్యతా సమావేశాల నిర్వహణ కమిటీ ఏర్పడిందన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని ముందుకు తీసుకొని పోవుటకు, కార్పొరేట్, ఫాసిస్టు, ఆర్ఎస్ఎస్, బీజేపీలను ఓడించుటకు వీలుగా దేశంలోని ఒకే విప్లవ కమ్యూనిస్టు పార్టీగా అవతరించడానికి జరుగుతున్న ఈ ప్రయత్నంలో భాగస్వాములు కావాలని, అన్ని కమ్యూనిస్టు విప్లవకర శక్తులను, వ్యక్తులను ఈ ఆర్గనైజింగ్ తరపున కమిటీ కోరుతున్నాదని అన్నారు.






## ఎన్నికల కోడ్ అనంతరం మున్సిపల్ అధికారులతో సమావేశం

కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం మున్సిపల్ అధికారులతో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ రఘులు సమావేశం నిర్వహించారు.



అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా అధికారులతో సమన్వయం చేసుకుంటూ సజావుగా నిర్వహించినందుకు మున్సిపల్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా ఆశీర్వాదంతో గెలుపొందిన నూతన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలిపారు. వారి సలహాలు, సూచనలు తీసుకుంటూ కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరాయంగా కృషి చేస్తామని అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాన్ కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో డిపూనయటీ ఇంజనీర్ రవి, సిబ్బంది పాల్గొన్నారు.



## స్కానింగ్, డయాగ్నస్టిక్స్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీ

### -తనిఖీలు నిర్వహించిన డిఎం అండ్ హెచ్వో ఫైజ్ మొహియుద్దీన్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: భద్రాద్రికొత్తగూడెం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జె.వి.ఎల్ శిరీష ఆదేశానుసారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్వో ఫైజ్ మొహియుద్దీన్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని పలు గవర్నమెంట్, ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లను, డయాగ్నస్టిక్స్ సెంటర్లను, క్లినిక్స్ ను తనిఖీ చేయడం జరిగింది. రికార్డులు పరిశీలించడం జరిగింది. అర్హత కలిగిన వారు మాత్రమే పరీక్షలు నిర్వహించవలసిందిగా తెలియజేశారు. పరిశీలన నివేదికను జిల్లా వైద్యాధికారి డాక్టర్ జే.వి.ఎల్. శిరీషకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బేబీ, జూనియర్ అసిస్టెంట్ సాంబశివరావు పాల్గొన్నారు.

## చిత్తారు శ్రీహరి యాదవ్‌కు ఘన నివాళి



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: చిత్తారు శ్రీహరి యాదవ్ ప్రజల మనిషి అని, ఎన్నో సామాజిక కార్యక్రమాలతో ప్రజల మనసును గెల్చుకున్నారని పలువురు వక్తలు ఘనంగా నివాళులర్పించారు. అఖిల భారత యాదవ్ మహాసభ ఆధ్వర్యంలో స్థానిక చిత్తారు శ్రీహరి యాదవ్ జిల్లా కార్యాలయంలో గురువారం చిత్తారు శ్రీహరి యాదవ్ 12వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ.. శ్రీహరి యాదవ్ యాదవ సంఘ పటిష్టానికి, సంఘ పురోభివృద్ధికి శ్రమిస్తూ అనువులు బాశారని నివాళులర్పించారు. ఆయన లేని లోటు ఎంతగానో కనిపిస్తుందని, ఆయన స్ఫూర్తితో ముందకు పోవాలన్నారు. అంతకముందు శ్రీహరి యాదవ్ చిత్రపటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య యాదవ్, అఖిల భారత యూత్ అధ్యక్షుడు చిత్తారు సింహాద్రి యాదవ్, గొర్రెల పెంపకం దారుల ఖమ్మం జిల్లా అధ్యక్షులు చింతలచెరువు కోటేశ్వరరావు, యాదవ్, పొదుల సతీష్ యాదవ్, తెల్లబోయిన రమణ యాదవ్, పొదిల తిరుపతిరావు, కన్నబోయిన రవి యాదవ్, ఎల్ఐసీ శ్రీను, భూపతి యాదవ్, మండే శ్రీనివాస్ యాదవ్, వాకధాని విజయ్, వాకధాని రఘుపతి యాదవ్, పంకు మురళి యాదవ్ పాల్గొన్నారు.

## కోలిండియా పోటీల్లో సింగరేణికి 20 పతకాలు




కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త: కోలిండియా ఇంటర్ కంపెనీ పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ టోర్నమెంట్లు ఈ నెల 4,5,6 తేదీల్లో నాగ్‌పూర్‌లోని వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లో నిర్వహించారు. ఇందులో భాగంగా సింగరేణి క్రీడాకారులు పురుషులు పవర్ లిఫ్టింగ్‌లో 8 మంది, మహిళా పవర్ లిఫ్టింగ్‌లో 6 మంది, వెయిట్ లిఫ్టింగ్‌లో 10 మంది, బాడీబిల్డింగ్‌లో 9 మంది పాల్గొని 20 పతకాలు సాధించారు. ఇందులో 5 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 7 కాంస్య పతకాలు , సీఐఎల్ రన్నరప్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని డబ్ల్యూపీఎస్ సీఎండీ మనోజ్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూపీఎస్ డైరెక్టర్ ద్వివేది, డైరెక్టర్ ఏకే సింగ్, ఇతర అధికారులు, సింగరేణి నుంచి డీవైపీఎం సుశీల్‌కుమార్, సీనియర్ పీవో సాయిస్వరూప్, పి.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## నూతన ముఖ్యమంత్రికి, మంత్రివర్గ సహచరులకు శుభాకాంక్షలు

### -బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డికి, వారి మంత్రివర్గ సహచరులకు బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ గురువారం ఒక పత్రిక ప్రకటన ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క, అలాగే మంత్రులుగా తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లా నుండి ప్రాతినిధ్యం పొందడం సంతోషకరమైన విషయం అని, వారికి నా తరపున, జిల్లా బీఆర్ఎస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ ఈ జిల్లా సమగ్ర అభివృద్ధికి ముగ్గురు మంత్రులు కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

# భట్టికి పట్టాభిషేకం



**రాజకీయ నేపథ్యం:**
విద్యార్థిదశ నుండి తన సోదరుడు మాజీ పిసిసిఅధ్యక్షుడు మల్లు అనంతరాములు ద్వారా రాజకీయ ఓనమాలు నేర్చుకున్న మల్లు భట్టి విక్రమార్క ఎన్ఎస్‌యూఐ కార్యకర్త నుండి పిసిసి కార్యదర్శిగా పార్టీ పదవుల్లో ఎదిగారు. నిబద్దత కలిగిన కార్యకర్తగా పార్టీకి విధేయునిగా ఉంటూ తన ప్రజాప్రతినిధిగా జీవితాన్ని ఆరంభించేందుకు అనేక ఒడిదొడుగులు ఎదుర్కొన్నారు. స్వర్గీయ సిఎం వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో 2007లో ఎమ్మెల్సీగా గెలిచి రెండేళ్ళు కొనసాగారు. ఈప్రాంతానికి ప్రాతినిధ్యంవహించి మంత్రిగా పనిచేసిన శీలంసిద్దారెడ్డి తదనంతరం సుధీర్ఘకాలం కమ్యూనిష్టుల ఏలుబడిలో కొనసాగిన మధిరస్థానానికి ఆయనకు డిలిమిటేషన్ ప్రక్రియతో మధిర ఎస్సీ రిజర్వ్‌కాబడిన స్థానానికి 2009లో శాసనసభ్యునిగా కాంగ్రెస్‌పార్టీ టిక్కెట్‌తో గెలుపొందారు. అప్పటినుండి

2014, 2018తోపాటు ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు.

**కాంగ్రెస్‌పార్టీలో పదవులు :**
1990-92వరకు పిసిసి ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా
2000-03 వరకు పిసిసి కార్యదర్శిగా


**అలంకరించిన పదవులు :**
ఆంధ్రాబ్యాంకు డైరెక్టర్‌గా 1994-2000వరకు

**ప్రజాప్రతినిధిగా :**
2007-2009వరకు శాసన మండలి సభ్యునిగా : 2009 ఎన్నికల్లో మధిర శాసనసభ్యునిగా ఎన్నిక వైఎస్ ప్రభుత్వంలో ఛీప్‌విప్‌గా, ఆతరువాత డిప్యూటిస్పీకర్‌గా పదవులు చేపట్టారు.
: 2014లో కూడా రెండవసారి ఎమ్మెల్యేగా గెలిచారు. టిపిసిసి వరి కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసారు. 2018ఎన్నికల్లో పార్టీ ప్రచారకమిటి బాధ్యతలు నిర్వహించారు.
మూడోసారి గెలిచిన ఈయన సిఎల్‌పి లీడర్‌గా కొనసాగారు.





# పరిణితికి పట్టం



**రాజకీయ నేపథ్యం :**
ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తుమ్మలది విశిష్ట స్థానం. రాష్ట్రంలోని ప్రధాన పార్టీని ఒంటి చేత్తో మూడు దశాబ్దాల పాటు ఆయన నడిపించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఆయన క్రీయాశీలకంగా పనిచేశారు. తన అనుచరులను ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దారు. 1982 సెప్టెంబర్‌లో చర్ల మండలం ఏటుపాక గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ సమక్షంలో ఆయన పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.

**అలంకరించిన పదవులు :** 1985, 1994, 1999, 2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుండి, 2016లలో తెరాస పార్టీ నుండి అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. 2015లో మండలికి ఎన్నికయ్యారు. 1985 నుంచి 1988 వరకు ఎన్టీఆర్ మంత్రివర్గంలో చిన్న నీటిపారుదలశాఖ మంత్రిగా, 1994 నుంచి 1999 వరకు ఎన్టీఆర్, చంద్రబాబుల మంత్రివర్గంలో చిన్న నీటి పారుదల, ఎక్సైజ్ శాఖ మంత్రిగా, 1999 నుంచి 2004 వరకు చంద్రబాబు మంత్రి వర్గంలో భారీ నీటిపారుదల, రోడ్లు భవనాల శాఖల మంత్రిగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ మంత్రిర్గంలో 2015 నుంచి 2018 వరకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, రోడ్లు, భవనాల శాఖల మంత్రిగా పనిచేసారు.

**తుమ్మల నాగేశ్వరరావు**
**పుట్టినతేది :** 15-11-1953 గండుగులపల్లి గ్రామం, దమ్మపేట మండలం, ఖమ్మం జిల్లా
**రాజకీయ ప్రవేశం :** 1983
**విద్యార్హత :** బీకాం
**భార్య :** భ్రమరాంబ
**సంతానం :** ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు మోహిని పోపూరి, చంద్రిక వల్లభనేని, తుమ్మల యుగంధర్





# ఆత్మాభిమానానికి అందలం



**జననం:** 1965, అక్టోబర్ 28న రాఘవరెడ్డి, స్వరాజ్యం దంపతులకు ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని నారాయణపురంలో జన్మించారు.

**విద్యాభ్యాసం :** వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన 1984లో కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ విద్యను, హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్యలో బిఏ డిగ్రీని పూర్తి చేశారు. ఏలూరులోని సీఆర్‌రెడ్డి కళాశాలలో ఎల్ఎల్‌బీ విద్యను పూర్తి చేశారు.

**వ్యక్తిగత జీవితం :** పొంగులేటికి 1992, మే 8న పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామానికి చెందిన మాధూరితో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు (హర్షారెడ్డి), ఒక కుమార్తె (స్వప్ని) ఉన్నారు.

**వ్యాపార జీవితం :** 1985లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామోదయ పథకంలో పేరువంచ మేజర్‌పై క్రాస్‌వాల్ నిర్మాణం చేశారు. ఆ క్రాస్‌వాల్ నిర్మాణం వల్ల 450 ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. అలా కాంట్రాక్టర్‌గా మారి ప్రభుత్వం తరుపున అనేక నిర్మాణాలు చేశారు. అలా ఉన్నత స్థితికి ఎదుగుతూ వచ్చారు.

**సామాజిక సేవలు :** తల్లిదండ్రుల పేరుతో పీఎస్ఆర్ ట్రస్టు పేరుతో అనేక సేవ కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఆయా గ్రామాల్లో మంచి నీటి ఎద్దటి సమయంలో ఉచితంగా తాగునీరు సరఫరా చేయడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, చదువుకునేందుకు స్థోమత లేని విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించడం, క్రీడా పోటీలు నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం లాంటి మొదలగు అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు.

**రాజకీయ ప్రస్థానం :** దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారి మీద అభిమానంతో 2013 ఫిబ్రవరి 23న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014లో తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యఆరు. 2014లో జరిగిన 16వ లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీ తరుపున ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గం నుండి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావుపై 11,974 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. పాలేరు ఉప ఎన్నికల సమయంలో 2016 మే 3వ తేదీన సీఎం కేసీఆర్ ఆహ్వానం మేరకు టీఆర్ఎస్ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

**నిర్వహించిన పదవులు :** 2014 సెప్టెంబర్ 1 నుండి 2019 వరకు రవాణా, పర్యాటక, సాంస్కృతిక శాఖ స్టాండింగ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఎనర్జీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన సంప్రదింపుల కమిటీలో సభ్యులుగా పనిచేశారు.

**తిరుగుబాటు :** ఏడేళ్లుగా పార్టీ విధేయతగా ఉంటూ పార్టీ అభివృద్ధితో పాటు ఆయా ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థుల గెలుపునకు తీవ్రంగా కృషి చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తనకు సముచితమైన ప్రాధాన్యత ఇవ్వలేదనే ఆవేదనతో 2033 జనవరి 1వ తేదీ నుంచి తనతో పాటు తన అనుచరులు కేసీఆర్‌పై తిరుగుబాటు జెండాను ఎగురవేశారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొంటూ 10 ఏప్రిల్ 2023న బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కమిటీ నాయకత్వం పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది.

**నేడు మంత్రిగా :** కాంగ్రెస్ పార్టీలో చేరిన పొంగులేటికి పాలేరు సీటు కేటాయించిన అధిష్టానం ఆయన అనుచరులకు కూడా మరో మూడు స్థానాలలో టికెట్లు ఇచ్చింది. పాలేరు నుండి 56వేల భారీ మెజార్టీతో విజయం సాధించిన పొంగులేటికి తొలిసారిగా మంత్రి పదవి వరించింది.



# ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





## -టీబీజీకేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 7 :

యావత్ సింగరేణి కార్మిక వర్గానికి 60కిపైగా ఎన్నో రకాల హక్కులు సాధించిపెట్టామని, ప్రతి ఒక్కరూ టీబీజీకేఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆమె గురువారం తన నివాసం హైదరాబాద్‌లో నిర్వహించిన సింగరేణి ఎలక్షన్స్ పై ఏర్పాటు చేసిన టీబీజీకేఎస్ నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని రకాల హక్కులను ఒక్క ఆందోళన నిర్వహించకుండానే తీసుకువచ్చిన చరిత్ర టీబీజీకేఎస్‌కు ఉందన్నారు. ఈ సమావేశంలో మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, అబ్దుల్‌రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజి, సీహెచ్‌వి రెడ్డి, బానోత్ కృష్ణ, నాగేల్లి వెంకటేశ్వర్లు, రాజేష్, హాజీజ్, విక్రమ్, మురళి, కృష్ణ, ఖాదర్‌లు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతు కన్నీరు

## -కళ్ల ముందే వర్షపు నీటిలో తడిసిన పంటలు -ఆదుకోవాలని వేడుకుంటున్న రైతులు



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 7 :

పినపాక ఏజెన్సీలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి పంటలు తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షంతో రైతు కళ్ల ముందే పంటలు తడిసి ముద్దయ్యాయి. వర్షానికి పంటలు తడవకుండా టార్పలిన్లు కప్పినా ఫలితం లేకుండా పోయింది.చేతికి వచ్చిన పంట తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నాయి. వరి కోసి వడ్లను ఆరబోసిన రైతులు, కల్లాల్లో మిర్చి, పత్తి ఉన్న రైతులు తడిసిన పంటను చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. పినపాక నియోజకవర్గంలో రైతులు వరి కోతలు మొదలు పెట్టి ధాన్యం ఆరబెట్టుకున్నారు. మిగిలిన రైతులు ముమ్మరంగా వరి కోతలు కోస్తున్నారు. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం, మిర్చి, పత్తి పై టార్పాలిన్లు కప్పినప్పటికీ వర్షంతో తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం, గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం, బూర్గంపాడు మండలాల్లో రైతులు వర్షం ప్రభావంతో నష్టపోయారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు టార్పాలిన్ కప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీటిలో వరి పంటలు నేలకొరిగినవి. ఎంతో కష్టపడి పండిస్తే చేతికి వచ్చిన పంటలు కురిసిన అకాల వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నాయని, ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయానికి తుఫాన్ వలన తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వ అధికారులు తడిసిన పంటలను పరిశీలించి న్యాయం చేయాలని, పంట నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు.

## మణుగూరు ఏరియాలో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 7 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని పీవీ కాలనీ నుంచి పీకేఓసీ-2 నూతన సైట్ ఆఫీసు వరకు సింగరేణి సంస్థ యాజమాన్యం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని గోదావరి లోయా బొగ్గు గని కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్ పాషా అన్నారు. ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. నూతనంగా పీకేఓసీ'2 విస్తరణలో భాగంగా కొండాపురం భూగర్భగని సమీపంలోఏర్పాటు చేసిన సైట్ ఆఫీస్ పీవీ కాలనీ నుంచి సుమారు 13 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. రాను పోను 26 కిలోమీటర్లు దూర ప్రయాణ వస్తుందన్నారు. ఇంత దూరం డ్యూటీలకు హాజరయ్యే ఉద్యోగులు ద్విచక్ర వాహనంపై వెళ్లి రావడం ఇబ్బందిగా ఉందన్నారు. ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నందున ప్రత్యేకంగా బస్సు సౌకర్యం ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిద్దయ్య, మంగీలాల్, సంజీవ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 7 :** ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. గురువారం మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని శేసగిరినగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన హెల్త్‌క్యాంపులో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు పీహెచ్‌సీ నందు టీ-హబ్‌ద్వారా అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంప్రసాద్, దమయంతి, సమ్మక్క, రవి, వినయ్, సుజాత పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సొసైటీ డైరెక్టర్ మృతి

అశ్వాపురం,డిసెంబర్07,ప్రభాతవార్త.



అశ్వాపురం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం డైరెక్టర్ టిడిపి మండల సీనియర్ నాయకుడు ఉమ్మడి డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య మేనమామ కందుల వీరయ్య(67) అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతిచెందారు.ఆయన గత 15 రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడు తూ హైదరాబాద్‌లోని ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ హాస్పిటల్‌లోనే మృతిచెందినట్లు వారి కుటుంబసభ్యులు తెలిపారు.ఆయన మృతిపట్ల సొసైటీ అధ్యక్షుడు తుళ్ళూరి బ్రహ్మయ్య డైరెక్టర్లు సంతాపం వ్యక్తం చేశారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన సామా


మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 7 :



రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మణుగూరు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి గురువారం హైదరాబాద్‌లో కలసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ప్రభుత్వంలో నూతన రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు.




## పంచాయతీల్లో బ్లీచింగ్ పనులు తక్షణమే చేపట్టాలి



పినపాక, డిసెంబర్ 07, ప్రభాతవార్త

తుఫాన్ కారణంగా మండల వ్యాప్తంగా మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు పడడంతో గ్రామ పంచాయతీల పరిధిలో, ప్రభుత్వ కార్యాలయాల్లో మురుగునీరు ప్రవహించింది. పారిశుధ్య పనుల్లో భాగంగా ప్రజలు ఎక్కువగా సంచరించే వీధుల వెంట, ప్రభుత్వ కార్యాలయాల్లో బ్లీచింగ్



పనులు ఎంపిఓ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గురువారం నిర్వహించారు. పంచాయతీల్లోని వీధుల వెంబడి మురుగు నీరు నిల్వ లేకుండా రహదారుల వెంబడి అపరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. మురుగునీరు పారిన చోట బ్లీచింగ్ చల్లించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ బాలుర వసతి గృహాల వద్ద, జూనియర్ కళాశాల ప్రాంతంలో, ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలు, అదేవిధంగా ఎంపిడిఓ, ఎమ్మార్వో కార్యాలయాల పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ పనులను సిబ్బంది చేపట్టారు. పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు మధు, నేత్ర వైద్యులు సంజీవ రావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొంగులేటికి పాయంకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

అశ్వాపురం,డిసెంబర్07,ప్రభాతవార్త.



నవంబర్ 30న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా ఘనవిజయం సాధించిన పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఎంపీపీ ముత్తినేని సుజాత గురువారం హైదరాబాద్‌లో కలసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.నూతన ఎమ్మెల్యేలను కలసినవారిలో పొంగులేటి శీనన్న సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని వాసు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులున్నారు.

# హస్తం మా నేస్తం...హస్తంతోనే మా పయనం

**-హస్తం గూటికి చేరేందుకు సిద్ధమవుతున్న నేతలు**
**-జంపింగ్ జపాంగ్‌లతో జర భద్రం అంటున్న రాజకీయ విశ్లేషకులు**
**-చోటా బడా నేతలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సిద్ధం**
**-స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భారీగా చేరికలుండే అవకాశం**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: నిన్న మొన్నటి వరకు పా పార్టీకి తిరుగు లేదు మళ్లీ మాదే రాజ్యాధికారం..మేం చెప్పించే వేదం అంటూ కొంత మంది నేతలు అన్న మాటలను విన్నాం..మా పార్టీ తిరుగులేని మెజారిటీతో గెలవబోతుంది అంటూ కాలర్లు ఎగరేసిన నాయకులు నేడు ఆ పార్టీకి బై బై చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. గల్లీ లీడర్ల నుంచి ప్రజా ప్రతనిధులుగా ఉన్న కొంత మంది తమ రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు స్థానికంగా వాళ్లకున్న పరపతిని పైరవీలను కొనసాగించుకునేందుకు అధికారంలో ఉన్న పార్టీలో చేరడం చూస్తూనే ఉంటాం. ఇంత వరకు బాగానే ఉన్నా చెట్టుపేరి చెప్పి కాయలమ్ముకునే వారితోనే తస్మాత్ జాగ్రత్త అంటూ పలువురు రాజకీయ ఉద్దండులు పేర్కొంటున్నారు. పవర్‌లో ఉన్నవారికంటే కూడా వారి అనుచరులుగా ఉన్నవారిదే హవా అనే విషయం చూస్తూనే ఉంటాం. ఇన్నాళ్లు ఓ పంచెన ఉండి జై జైలు కొట్టిన నేతలే నేడు జంపింగ్‌ల పేరుతో అధికారంలో ఉన్న వారి వద్దకు చేరి తమ స్వార్ధ ప్రయోజనాలను కొనసాగించే ప్రక్రియకు శ్రీకారం చుట్టడంలో వారికి వారే సాటి అనే విధంగా చేస్తుంటారు. ముఖ్యంగా ఇల్లెందు విషయానికి వస్తే ఇది ముమ్మాటికీ నిజమనే విషయాలు ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్న రాజకీయాల్లో చురుగ్గాపాల్గొని విశ్రాంతిని తీసుకుంటున్న నాయకులకు తెలిసిన విషయమే. నిన్న మొన్నటి వరకు ఆక్రోశాన్ని చూపిస్తూ ఓడించడమే ధ్యేయంగా పనిచేసిన వారు నేడు లెక్కలు తారుమారవ్వడంతో వెంటనే ప్లేట్ ఫిరాయించి భుజం మీద కండువాలను కాళ్లకు చెప్పులు మార్చినంత సులభంగా మార్చేస్తుంటారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు..వారు చెప్పే మాటలు ఇచ్చే సలహాలు అప్పటి వరకు తోడుగా ఉన్న వారిని సైతం దూరం నెట్టి కళ్లబొల్లి మాటలు చెప్పే జంపింగ్‌లకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందనేది చూస్తూ వస్తున్నాం. ప్రస్తుతం ఎమ్మెల్యేగా గెలిచిన హస్తం పార్టీ ఈ దఫా అధికారంలోకి సైతం రావడంతో తమకు అడ్డూ అదుపూ లేదనే స్వార్థపూరిత ఆలోచనలతో తేనెపూసిన కత్తిచందంలా వెనువెంటనే తిరుగుతారనే ఆరోపణలు లేకపోలేవు.

**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో..**

వచ్చే జనవరితో సర్పంచ్‌ల పదవి కాలం పూర్తవుతుండటంతో ఇప్పటికే కొంత మంది పార్టీ మారే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో హస్తం గూటికి చేరేందుకు ప్రయత్నాలను సైతం వేగిరం చేస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా స్వార్థ పూరిత ప్రయోజనాల కోసం పార్టీలు మారే వారి విషయంలో పార్టీలో చేర్చుకునే సమయంలో ఆచితూచి అడుగులు వేయకుంటే అధికారంలో ఉన్నప్పటికీ స్వార్ధ పరుల ఎత్తుగడలకు పావుల్లా మారే అవకాశం లేకపోలేదు. కేవలం సర్పంచ్ ఎన్నికలే కాకుండా ఎంపీపీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ కోసం వస్తున్నారా లేక స్వప్రయోజనాల కోసం వస్తున్నారా అనే విషయాన్ని గ్రహించి అడుగులు ముందుకెస్తే తప్ప భవిష్యత్తు బాగుంటుందని లేదంటే కొత్త సీసాలో పాత సారాలా మారే అవకాశం లేకపోలేదనే మాటలు వినబడుతున్నాయి.




## మిచాంగ్ బాధితులను ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి



ఇల్లందు,అర్బన్,డిసెంబర్7, ప్రబాతవార్త: ఆకాలంగ మిచాంగ్ తుఫాన్ రూపంలో తీవ్రంగ నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల కొత్త ప్రభుత్వం అదుకోవాలని ఎన్డీ,ఏఐకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం మండలంలోని పోలారం,మర్రిగూడెం పంచాయతీల్లో పంటనష్టపోయిన ప్రాంతాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగ ఎన్డీ డివిజన్ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు ప్రసాద్,గౌని ఐలయ్యలు మాట్లాడుతూ,ఆరుగాలంపండించిన పంట చేతికి అంది వచ్చే సమయంలో మిచాంగ్ మింగివేసిందన్నారు. కుప్పలు కొట్టి కల్లాలో ఉన్న వరి,కొత దశలోఉన్న మిర్చి,తదితర పంటలుతీవ్రంగ నష్టంపోయ్యా యన్నారు. ఈ రైతాందన్ని ప్రభుత్వం అదుకోవాలన్నారు. పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 50వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఇదిఇలా ఉండగ ఎన్డీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు నేతృత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలానుకలిసి పంటనష్టపోయిన బాదితులను అదుకోవలని విజ్ఞప్తి చేశారఉ. ఈ కార్యక్రమంలో చింత ఉదయ్,పూనెం కోటయ్య,జోగు కాంతారావు,కల్తీ సీతారామలు,సర్పంచ్ వాంకుడోత్ సరోజా,మంగయ్య, మంగీలాల్,తారాచంద్,బిక్షం,రాంబాబు,బావ్‌సింగ్,వెంకన్న,లక్ష్మన్ తదితం లు పాల్గొన్నారు.

## కోరం కనకయ్యకు పలువురు అభినందనలు



ఇల్లందు,అర్బన్,డిసెంబర్7, ప్రబాతవార్త: ఇల్లందు ఎమ్మెల్యేగా గెలుపొంది మరో రెండు రోజులో పదవీ బాధ్యతలు స్వీకరించపోతున్న కోరం కనకయ్యకు పలువురు నాయకులు గురువారంపుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లందు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని అయనను కోరారు. అభినందనలు తెలిపినవవారిలో మున్సిలప్ చైర్మన్ దమ్మాలాపాటి వెంకటేశ్వరరావు,మేకల మల్లిబాబు యాదవ్,ఫతే మహ్మద్,బోమ్మిడి శ్రీను యాదవ్, వెంకటరమణ,బాలిని శ్రీశైలం, పల్లబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారంకు బస్సులో వెళ్తున్న ఎమ్మెల్యే పాయం



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 7 : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఎల్బీ స్టేడియంకు గురువారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఎల్ల హోటల్ నుంచి ప్రత్యేక బస్సులో ఎమ్మెల్యేలతో కలిసి వెళ్లారు. అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని నూతన సీఎం, మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ చరిత్రలో నేడు సువర్ణాధ్యాయం



అశ్వాపురం,డిసెంబర్07,ప్రభాతవార్త. తెలంగాణ చరిత్రలో నేడు సువర్ణాధ్యాయమని మండల కాంగ్రెస్ శ్రేణులు అబివర్ణించారు. ఎన్నికలలో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బొబ్బల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్‌రెడ్డి గుండెధైర్యం తెగింపు తెగువ రవ్వంత అనుకున్న రేవంత్‌ను రాష్టానికి ముఖ్యమంత్రిని చేసిందని కొనియాడారు. రాష్ట్రప్రజలకు మంచి రోజులొచ్చాయని పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా వుంటారని ఆశాభావం వ్యక ్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు మొర్నేనేని చంద్రకళ జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ పొడియం అనిల్‌కుమార్ వలబోజు మురళీకృష్ణ సంతపురి సతీష్‌కుమార్ గొల్లపల్లి నరేష్ దోసపాటి చింటు అక్కినపల్లి రమేష్ జోగి రాజు దాసరి బిక్షమయ్య కమ్మాల యాకయ్య తోట సత్యనారాయణ కుర్సం రాంబాబు వరప్రసాద్ భూక్యా సాయికిరన్ పాల్గొన్నారు.

## ముగ్గురు మంత్రులతో అభివృద్ధిలో దూసుకుపోనున్న ఉమ్మడి జిల్లా



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గతంలో ఎన్నడూ లేని విధంగా ముగ్గురు మంత్రులు నియమితులవ్వడం ఖమ్మంతోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందుకు దూసుకుపోతుందని ఇల్లెందు నియోజకవర్గ పట్టణ, గ్రామీణ ప్రాంత



ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాసరావు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. అంతే కాదు పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో బాణాసంచాను పేల్చుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులకు క్యాబినేట్‌లో చోటు దక్కడంతో పాటు ఎమ్మెల్యేలంగా ఈ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం మినహా కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా ఉండటం జిల్లా పురోభివృద్ధికి ఎంతో తోడ్పాటుగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా ఇల్లెందు నియోజకవర్గంనకు సంబందించి కొమరారం, బోడు మండలాల ఏర్పాటు ఇల్లెందును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి ఉన్న నేపథ్యంలో అవి నెరవేరుతాయని ప్రజలు ధీమాగా ఉన్నారు. ఇక సీతారామ ప్రాజెక్టు సైతం త్వరితగతిన పూర్తై నియోజకవర్గంతో పాటు జిల్లా తాగు, సాగు నీటితో సశ్యశ్యామలమవుతుందని ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు దిగ్గజాలు మంత్రులుగా పదవులు చేపట్టడం పట్ల ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకుంటున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పులిగళ్ల మాధవరావు..



ఎమ్మెల్యే కోరం కనకయ్యను మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పులిగళ్ల మాధవరావు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా పులిగళ్ల మాధవరావు మొన్నటి వరకు బీఆర్‌ఎస్‌లో కొనసాగి అసమ్మతి నేపథ్యంలో ఎన్నికల వేళ స్తబ్దతగా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు కనకయ్యను కలవడం పట్ల పులిగళ్ల కాంగ్రెస్‌లో చేరుతారా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# రోడ్లు భవనాల శాఖ మంత్రిగా తుమ్మల

### మంత్రి వర్గంలో అత్యధిక సీనియర్
### దమ్మపేట మండలంలో సంబరాలు

*దమ్మపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
దమ్మపేట మండలానికి చెందిన తుమ్మల నాగేశ్వరరావు రోడ్లు భవనాల శాఖ మంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఎల్‌బిస్టేడియంలో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తుమ్మలచే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో అత్యధిక వయస్కుడి(70 సంవత్సరాలు)గా, ఎక్కువ సార్లు మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎకైక వ్యక్తిగా తుమ్మల గుర్తింపు తెచ్చుకున్నారు. మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామానికి చెందిన తుమ్మల స్వతహాగా రైతు కుటుంభం. ఆయన బికామ్ చదువుకోగా 1983లో రాజకీయ ఆరంగేట్రం చేశారు. ఈ క్రమంలో 1985 నుండి 1988 వరకూ దివంగత్ ఎన్‌టిఆర్ మంత్రి వర్గంలో చిన్న నీటి పారుదల శాఖ మంత్రిగా, 1994 నుండి 1999 వరకూ ఎన్‌టిఆర్, చంద్రబాబు మంత్రివర్గంలో చిన్ననీటి పారుదల, ఎక్సైజ్ శాఖ మంత్రిగా, 1999 నుండి 2004



వరకూ చంద్రబాబు మంత్రివర్గంలో భారీ నీటి పారుదల, రోడ్లు భవనాల శాఖ మంత్రిగా పనిచేశారు. 2015 నుండి 2018 వరకూ కెసిఆర్ మంత్రివర్గంలో రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రిగా చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యాబినేట్‌లో మరోమారు రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో భారీ నీటి పారుదల, చిన్న నీటి పారుదల, రోడ్లు, భవనాలు, మహిళ శిశు సంక్షేమం, ఆబ్కారి శాఖ మంత్రులుగా చేసిన అపార అనుభవం ఉంది. ఇక 2015లో ఎమ్మెల్సీగా కూడా పనిచేశారు. ఇక ఎమ్మెల్యేగా 1985, 1994, 1999, 2009, 2014ల్లో ఇలా ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇటీవల బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన తుమ్మలకు అధిష్ఠానం ఖమ్మం ఎమ్మెల్యే టికెట్‌ను కేటాయించింది. ఈ క్రమంలో పువ్వాడ అజయ్ కుమార్‌ను ఓడించి దాదాపు 49వేల మెజార్టీతో విజయం సాధించి మరో మారు ఎమ్మెల్యే అయ్యారు. రాష్ట్రంపై పట్టు, అపార అనుభవం ఉన్న తుమ్మల సేవలను వినియోగించుకునేందుకు గాను కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ మంత్రివర్గంలో స్థానం కల్పించింది. దీంతో దమ్మపేట మండలానికి చెందిన తుమ్మలకు మంత్రి పదవి మరో మారు రావడంతో మండల వాసులు సంబరాలు చేసుకున్నారు. రాజకీయ దురంధరుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన మరో మారు ఆయన మార్క్ పాలన రాష్ట్రంలో చేస్తారని ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు.

# పేటలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా గురువారం ఎల్‌బిస్టేడియంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం, మన జిల్లాకు చెందిన ముగ్గురు నాయకులు క్యాబినేట్‌లో స్థానం దక్కి ప్రమాణ స్వీకారం చేయడంతో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ముఖ్యమంత్రికి మరియు క్యాబినేట్‌లో స్థానం దక్కిన ఉభయ ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వరావుకు, భట్టి విక్రమార్కలకు శుభాకాంక్షలు తెలిపారు. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, జూపల్లి ప్రమోద్, అట్టం రమ్య, వేముల భారతి, రేమళ్ళ కేదర్‌నాద్, నండ్రు రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యంలో సామాజికత అవశ్యం

### -కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

*ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :*
సాహిత్యంలో సామాజికత ఆవశ్యం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ తెలుగు విభాగం హైదరాబాద్ విశ్వజన కళామండలి ఆధ్వర్యంలో తెలుగు విభాగ సెమినార్ హాల్‌లో విభాగ అధిపతి ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్న ఒకరోజు సదస్సు డాక్టర్ మాస్టర్జీ సాహిత్యం -సామాజికత లో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సాహిత్యంలోని పాత్రలు సజీవమైనవని, విద్యార్థి తాత్కాలిక ప్రయోజనాలకు లోనుకావద్దని, అందరిని సమదృష్టితో చూడాలని, సమాజ అధ్యయనం జరగాలన్నారు. సామాజిక సమస్యలను తాత్వికతతో, తార్కికంగా, హేతుబద్ధతతో పరిష్కరించాలని



అన్నారు. సాహిత్యం ప్రజలకు నేరుగా కనెక్ట్ కావాలని, సమాజ పరివర్తనలో అటుపోట్లు సహజం అన్నారు. గుణాత్మక విద్య, వందకు వందశాతం అక్షరాస్యత అవసరం అన్నారు. విద్యార్థులు మాస్టర్‌జి సాహిత్యంపై పరిశోధనలు చేయాలన్నారు. విద్యకు మించిన ఆయుధం లేదని, విముక్తి పొందాలంటే నినాదాలకు పరిమితం కావద్దన్నారు. కార్యక్ర మంలో గంగాధరి శ్రీరాములు, నిజామాబాద్ తెలంగాణ విశ్వవిద్యాలయ ఆచార్యులు ఆచార్యగుండెడప్పు కనకయ్య, హైదరాబాద్ మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్శిటీ ఆచార్యులు ఆచార్య జి.వి.రత్నాకర్, బోధనా బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## 100 ఎకరాల్లో మొక్కజొన్న నేలమట్టం

### తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి రైతుల వేడుకోలు



*దమ్మపేట ఏజన్సీ, డిసెంబర్ 7,ప్రభాతవార్త:*
మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో ఎడతెరపి లేని వర్షాలు కురిశాయి. ఈ తుఫాను ప్రభావంతో 100 ఎకరాల్లో మొక్కజొన్న సాగు నేలమట్టమైంది. దమ్మపేట మండలానికి చెందిన కందుల వెంకటేశ్వరరావు గంగుల గూడెం గ్రామంలో 50 ఎకరాల మొక్కజొన్న సాగు చేస్తున్నారు. అదే గ్రామానికి చెందిన కూరం రామారావు, వంకా వీరభద్రంలు కలిసి 50 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. మీచౌంగ్ తుఫాను ప్రభావంత మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మొత్తం 100 ఎకరాల మొక్కజొన్న సాగు నేలమట్టమైంది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## పొగాకు పంటలు పరిశీలించిన బోర్డు బృందం



*అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*
మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పొగాకు పంటలను జంగారెడ్డిగూడెం పొగాకు బోర్డు బృందం గురువారం పరిశీలించింది. బోర్డు చైర్మన్ సిహెచ్ యశంత్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట పరిసర ప్రాంతాల్లో రైతులు నష్టపోయిన పంటలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకృతి వైపరిత్యాలతో పొగాకు పంటకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. రైతులు ఆందోళన పడవద్దని, ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సహాయం అందేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జె సురేంద్ర, జెసి ప్రభాకర్, బాలాజీ, వెంకయ్య, వెంకటరావు, గడ్డమణుగు సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌తో కూలిన ఇల్లు-ఆదుకోవాలని వేడుకోలు

*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*



మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో అనేక మంది తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. వర్షానికి నానిన పలు గృహాలు కూలిపోయాయి. ఈ నేపథ్యంలో మండలంలోని పేరాయిగూడెం పంచాయతీలోని మోడల్‌కాలనీకి చెందిన జాలా తిరుపతమ్మ అనే నిరుపేద ఒంటరి మహిళకు చెందిన పూరిపాక వర్షం ధాటికి కూలిపోయింది. రెక్కాడితే గాని డొక్కాడని దినసరి కూలిగా తిరుపతమ్మగా జీవనం సాగిస్తుండగా అకాల వర్షంతో ఉన్న ఇంటిని కోల్పోవడం జరిగిందని లబోదిబో మంటుంది. తనను ఆదుకోవాలని వేడుకుంటుంది.

# అక్రమణల తొలగింపు నోటీసులు 24గంటల సమయం

కారేపల్లి, డిసెంబర్ 7, ప్రభాతవార్త : ప్రతినిత్యం రద్దీగా ఉండే కారేపల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్ళే రహదారి మార్గంలో కూరగాయల దుకాణాలు, చిరువ్యాపారులు రహదారి మార్గంపైనే విక్రయాలు కొనసాగిస్తుండడంతో వాహనాల రాకపోకలు పాదదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్న గురువారం పలువురికి పంచాయితీ కార్యదర్శి నోటీసులు అందజేశారు. ఇటీవల సంబంధిత వ్యక్తులకు తొలగింపు చేపట్టాలని నోటీసులు ఇచ్చిన ఏలాంటి స్పందన రాకపోవటంతో ఎంపీడీవో చంద్రశేఖర్ పంచాయితీ కార్యదర్శి నోటీసులు ఇవ్వాలని సూచించారు. నోటీసులు అందుకున్న వ్యక్తులు 24గంటల్లో తొలగించకపోతే చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం మండల కేంద్రమైన



కారేపల్లి గ్రామానికి ప్రతిరోజు గ్రామ పంచాయితీల నుండి వందలాది మంది ప్రజలు ఇతర ప్రాంతాల వారు రైలు ప్రయాణం నిమిత్తం వెళ్ళే ప్రయాణీకులు స్టేషన్ బజార్ మార్గాన్ని ప్రయాణించాల్సి వస్తుంది. ఇకపోతే రహదారి మార్గంపైనే వాహనాలు నిలిపివేయడంతో పాటు కొనుగోలు చేసే వ్యక్తులతో విపరీతంగా రద్దీ ఏర్పడుతుంది. గత కొన్ని నెలల క్రితం ఈ మార్గంలో డ్రైనేజీ ఆక్రమణలు తొలగించడంతో పాటు రహదారి మార్గంపై దుకాణాలను తొలగించిన క్రమంలో రాకపోకలకు మార్గం సుగమం అయింది. అయితే ఇటీవల రాజీవ్ విగ్రహం వద్ద పక్కనే కూరగాయల విక్రయించడంతో పాటు డ్రైనేజీ దాటి కూల్ డ్రింక్ ట్రేలు దుకాణాల ముందు కట్టడాలు, డ్రైనేజీ దాటి ఏర్పాటు చేశారు.

# జెవిఆర్ ఓసిలో డ్రిల్‌మిషన్.,పంపులు నీటమునక

## అధికారుల నిర్లక్ష్యం లక్షల్లో సంస్థకు నష్టం

సత్తుపల్లి-ప్రభాతవార్త

తాజా తుఫాన్‌కి సత్తుపల్లి జెవిఆర్ ఓపెన్ కాస్ట్‌లో నీరుచేరి.,ఖరీదైన డ్రిల్‌మిషన్‌తోపాటు పంపులు నీటమునిగి లక్షల్లో నష్టం సంభవించింది. సోమ-మంగళవారాల్లో 160మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా.,మైన్‌లో భారీ ఎత్తున వరదనీరు చేరింది. బొగ్గు వెలికి తీయడానికి రంధ్రాలు వేసే డ్రిల్లింగ్‌మిషన్ దాదాపు 8అడుగుల నీటిలో మునిగింది. రెండురోజులుగా ఇది నీటిలో నానుతూ అమూల్యమైన పరికరం సర్వనాశనమై లక్షల్లో నష్టం వాటిల్లింది. ఈ విషయాన్ని కార్మికులే చెబుతున్నారు. ఓసిలో పేరుకుపోయిన నీటిని బయటికి తోడే శక్తివంతమైన పంపులు కూడా నీళ్ళపాలయ్యాయి. భయంకర తుఫాను ఉందంటూ సంబంధిత వాతావరణ శాఖ చాలా ముందునుంచే హెచ్చరిస్తున్నా కొందరు అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోలేదనే ఆరోపణలున్నాయి. వాస్తవానికి వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉండగా, ఇంత నిర్లక్ష్యం ఎందుకు వహించినట్లో అర్థంకావడంలేదని సింగరేణి వర్గాలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఓసిలో చిన్న ఉద్యోగులు కార్మికుల వల్ల ఏదేని స్వల్ప తప్పిదాలు జరిగితేనే సస్పెండ్ చేయడం, నోటీస్‌లు ఇవ్వడం జరుగుతున్నది కానీ, అధికారుల నిర్లక్ష్యంతో యంత్రాలు దెబ్బతిని సంస్థకు లక్షల్లో నష్టం వాటిల్లితే.,యాజమాన్యం బాధ్యులైనవారిపై చర్యలు ఎందుకు తీసుకోరని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి తప్పిదాలు భవిష్యత్తులో జరుగకుండా చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

పిఓ వివరణ:

దీనిపై జెవిఆర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టాఫీసర్ వెంకటాచారి వివరణకోరగా, తుఫానువల్ల నీటిలో ఉన్నప్పటికీ, వాటిని బయటకు తీస్తామని, ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు.

## దూరవిద్య పరీక్షల పరిశీలన..



ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త : కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య పీజీ పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ గురువారం నగరంలోని లాల్‌బహదూర్ కళాశాలలో పరిశీలించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన రంజిత్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త :



ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్‌ను వరంగల్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేత వీరమల్ల రంజిత్‌రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులు, తెలంగాణ ప్రజలు సంక్షేమ పాలనను చూడబోతున్నారని అన్నారు. అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరిగే విధంగా పాలన ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి అధికారంలోకి తీసుకవచ్చినందుకు ఆయన రాష్ట్రప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## కేయూలో అవగాహన సదస్సు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త : కేయూ సెనెట్‌హాల్‌లో నేడు(శుక్రవారం) ఉదయం 11గంటలకు ఒకరోజు అవగాహన సదస్సు ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ కెరీర్స్ ఇన్ ఐపీఆర్ అవేర్నెస్ ప్రోగ్రాం అనే అంశంపై నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో విషయ నిపుణులతోపాటు ముఖ్య అతిథిగా వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, పరిశోధకులు హాజరు కావాలని వారు తెలిపారు.

## నేటినుంచి ఎంఫార్మసీ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 7 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఎం ఫార్మసీ రెండవ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 8నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలు 8, 11, 13, 15తేదీలలో మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరుగుతాయని, మిగతా వివరాలకు కేయూ వెబ్‌సైట్‌ను చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు.

## రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం పట్ల పెంబర్తిలో సంబరాలు

జనగామ టౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త : జనగామ జిల్లా పెంబర్తిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంపట్ల కాంగ్రెస్ నాయకులు పెంబర్తి గ్రామ ప్రచార కమిటీచైర్మన్ గోదల వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బాణసంచా కాల్చి ఘనంగా సంబరాలను నిర్వహించారు. ఈసందర్భంగా గోదల వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకవెళ్లుతుందన్నారు. సోనియా, రాహుల్ ప్రవేశ పెట్టిన ఆరు సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవిధంగా కృషి చేస్తామని, జనగామ జిల్లాను అభివృద్ధి పథంలో ఉండేవిధంగా కృషిచేస్తామని తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గొలుసుల దుర్గేశ్, సంపత్, శివాహి, బక్కిలింగం, ఆత్మకూరు భాను, బుర్రి మహేందర్, కర్ణాకర్, సుధాకర్, దయాకర్, దుర్గాచలం, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.




## కోట మైసమ్మ అమ్మవారికి హారం వితరణ

కారేపలి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :



కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ అమ్మవారికి గురువారం రూ. 1,02,500లు విలువగల కంఠహారాన్ని భక్తులు విరాళంగా అందజేశారు. మహబూబ్‌బాద్ జిల్లా ములకనూరు గ్రామానికి చెందిన కడియాల భారితికి అమెరికాలో ఉద్యోగం రావడంతో కంఠహారాన్ని అందించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, కార్యనిర్వహణ అధికారి కొండకింది వేణుగోపాలచార్యులు దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్బంగా భక్తులు మాట్లాడుతూ.... అమ్మవారిని కొలిచిన వారికి తమ కోరికలు తీరుతాయనడానికి తార్కానంగా ఉన్నామన్నారు. ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాబి రామారావు మాట్లాడుతూ..... నమ్మి కొలిచిన వారికి కొంగుబంగారంలో కోట మైసమ్మ అమ్మవారు ఎల్లవేళలా తోడు ఉంటుందని, ఈ విషయం మరొకసారి రుజువైందన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, అర్చకులు కొత్తలంక కైలాష్‌శర్మ, సిబ్బంది మూడ్ మోహన్, లలిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పనులు ప్రారంభం



కారేపల్లి,డిసెంబర్ 7, ప్రభాతవార్త : సింగరేణి మండలం మాదారం గ్రామ పంచాయితీలో డిఎంఎఫ్‌టి నిధుల కింద మంజూరైన సీసీ రహదారి పనులను మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ గురువారం ప్రారంభించారు. మాదారం గ్రామంలో నున్న బుచ్చయ్య ఇంటి నుండి పంచాయితీ రోడ్డు వరకు రూ. 5లక్షలతో పాటు రూ. 4లక్షలు వ్యయంతో మరొక రోడ్డును ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా గోవిందతండా గ్రామంలో రూ. 8లక్షల వ్యయం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామ పంచాయితీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా 2,3 మినహా పంచాయితీలో అన్ని సీసీ రహదారులు పూర్తిగా వచ్చాయన్నారు. ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రహదారి మార్గాల్లో డ్రైనేజీ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. పంచాయితీలో పల్లె ప్రకృతి వనం ద్వారా వందలాది మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టినట్లు తెలిపారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మాదారం చెరువు కట్టపై రహదారి ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. పంచాయితీ అభివృద్ధిలో తమకు సహకరిస్తున్న ప్రజలకు పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసాని లక్ష్మీనారాయణ, గుర్రం నర్సయ్య, నున్న బుచ్చయ్య పాల్గొన్నారు.

# ఆమె కష్ట పడింది .... ఎమ్మెల్యే అయింది

### న-సత్తుపల్లి చరిత్ర సృష్టించిన తొలి మహిళా ఎమ్మెల్యే -74 సం॥ నియోజకవర్గ చరిత్రలో ఈ ఎన్నిక రికార్డు



సత్తుపల్లి, డిసెంబర్ 7, (ప్రభాతవార్త):
రాజకీయమంటే మచ్చుకైనా తెలియని ఆమెకు రాజకీయ ఎత్తుగడలు అంతకన్నా తెలియని సామాన్య వైద్యురాలిగా ప్రజలకు సేవలు చేస్తూ వస్తున్న డా. మట్టా రాఘమయి ఓ సామాన్య మహిళ.ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించి నాల్గవ సారి ఎమ్మెల్యేగా పోటీలో ఉన్న సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సండ్ర వెంకట వీరయ్యను ఎవరూ ఊహించని విధంగా అత్యధిక మెజార్టీతో గెలుపొంది సత్తుపల్లి నియోజకవర్గ చరిత్ర తిరగరాసి ఎమ్మెల్యే అయింది సామాన్య మహిళా డా. మట్టా రాఘమయి. 74 సంవత్సరాల నియోజకవర్గ చరిత్రలో 16 సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అంతా పురుష అభ్యర్థులే గెలుపొందారు. 17వ సారి జరిగిన ఈ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో డా. మట్టా రాఘమయి మహిళా ఎమ్మెల్యేగా గెలుపొంది ఈ నియోజకవర్గంలో రికార్డు సృష్టించింది. 2014 లో భర్త డా, మట్టా దయానంద్ వైఎస్ఆర్ పార్టీ నుండి పోటీ చేసి స్వల్ప ఓట్లతేడాతో ఓటమి పాలైయ్యారు.

అయినప్పటికీ ఆయన నిరుత్సాహ పడకుండా నాటి నుండి ప్రజల మధ్యే ఉంటూ వారి అవసరాలు తీర్చుకుంటూ వస్తున్న దయానంద్‌పై రాజకీయంగా దెబ్బ కొట్టాలని కుల సర్టిఫికెట్‌ను ప్రత్యేర్థులు రద్దు చేయించారు. ఇలాంటి దురహంకార చర్యలకు స్వస్తి పలకాలని ప్రభుత్వ వైద్య వృత్తి చేస్తున్న రాఘమయి తాను సైతం అంటూ భర్తకు తోడుగా తన ఉద్యోగాన్ని సైతం వదులుకొని ప్రజలకు సేవ చేయాలని ముందుకొచ్చింది. పార్టీ టికెట్టు నాకు వచ్చినా, నా భర్తకు వచ్చినా సరే అంటూ గత 3 నెలలుగా నియోజకవర్గ వ్యాప్తంగా డా. రాఘమయి స్వశక్తితో అదినాయకత్వం అంటూ లేకుండా గ్రామాలలో ప్రజల మధ్యే తిరిగారు. రాత్రినకా, పగలనకా నిద్రాహారాలు సరిగ్గా లేక కష్టపడ్డారు. ఈమె కష్టానికి ఫలితంగా కాంగ్రెస్ అధిష్ఠానం నామినేన్ల 3వ రోజు టికెట్టు ప్రకటించింది. అందవచ్చిన అవకాశాన్ని డా. రాఘమయి టికెట్టు ప్రకటించిన దగ్గరి నుండి తాను నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో విస్తృతంగా తిరిగా అధికార పార్టీ వ్యతిరేక విధానాలను, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటి పదకాలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో ఆమె సఫలమయ్యారు. తాను 20 ఏళ్లకుపైగా వైద్య రగంలో ప్రజలకు సేవలందించానని, ఎమ్మెల్యేగా గెలుపొందితే మీకు ఇంకా ప్రభుత్వ పరంగా, మరియు నా వైపు నుండి మరింత అభివృద్ధి పనులు చేస్తానని చెప్పి వారి అభిమానాన్ని చూరగొన్నారు.

నియోజకవర్గంలో గెలిచిన వారు :
1952లో నియోజవర్గం ఏర్పడిన తొలి సారి పిడిఎఫ్ (పోగ్రెసివ్ డెమోగ్రసి పార్టీ) నుండి కందిమళ్ల రామకృష్ణారావు, 1957 కాంగ్రెస్ నుండి జలగం కొండలావు, 1962లో, 1972, 1978వ సంవత్సరంలలో కాంగ్రెస్ నుండి జలగం వెంగళరావు, 1979లో కాంగ్రెస్ నుండి జేష్ట వెంకటేశ్వరరావు, 1983లో కాంగ్రెస్ నుండి జలగం ప్రసాద్‌రావు, 1985లో తెలుగుదేశం నుండి తుమ్మల నాగేశ్వరరావు, 1989లో కాంగ్రెస్ నుండి జలగం ప్రసాద్‌రావు, 1994లో తెలుగుదేశం నుండి తుమ్మల నాగేశ్వరరావు, 1999లో తెలుగుదేశం నుండి తుమ్మల నాగేశ్వరరావు, 2004లో కాంగ్రెస్ నుండి జలగం వెంగళరావు, 2009 మరియు 2014, 2018లో తెలుగుదేశం నుండి సండ్ర వెంకట వీరయ్యలతో పాటు పైన తెలిపిన వారు గెలుపొందారు. ఇప్పటి వరకు వరకు జరిగిన ఎన్నికలలో 16 మంది పురుష అభ్యర్థులను అసెంబ్లీకిపంపిన ఓటర్లు గత నెల 30 నజరిగిన ఎన్నికలలో తొలసారిగా డా. మట్టా రాఘమయి దయానంద్‌ను మహిళా ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపుతున్న చరిత్ర ఓటర్లది.

# తుఫాను బీభత్సానికి 27 వేల ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

**వరదల మూలంగా కొట్టుకు పోయిన రోడ్లు**
**యాతలకుంట, చెరుకులపల్లి గ్రామాల ప్రజలకు రాకపోకలు బంద్**
**నీటితో జల కళ సంతరించుకున్న చెరువులు**

సత్తుపల్లి, డిసెంబర్ 7, (ప్రభాతవార్త):
బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావం మూలంగా సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి పంటలు 27 వేల ఎ కరాలలో 16



వేల 300 మంది రైతులకు తీవ్రంగా నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా నివేదికలలో ఖమ్మం వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ విజయ నిర్మల ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. అకాల వర్షం ప్రభావం మూలంగా సత్తుపల్లి డివిజన్ వ్యాప్తంగా కురిసిన వర్షానికి



చెరువులన్నీ నీటితో నిండి జక కళ సంతరించుకున్నాయి. సత్తుపల్లి ప్రాంతంలోని బేతిపల్లి మధ్యధార చెరువు 16 అడుగుల సామర్థ్యం నీటి మట్టం కాగా, బుధవారం ఉదయానికి 18 అడుగులు నీరు చేరుకొని అలుగు ఉధృతంగా ప్రవహిస్తుంది.

గత రెండు రోజుల నుండి కురుస్తున్న ఈ వర్షాల ప్రభావంగా 158. మి.మి. వర్షపాతం నమోదైంది. వర్షం ప్రభావంగా మండలంలోని రామానగరం వద్ద గంగారం వైపు వెళ్లే దారి కొట్టుకు పోవడంతో మరియు జగన్నాధపురం చెరుకుపల్లి మధ్యలో రోడ్డు కొట్టుకు పోవడం వల్ల సత్తులప్లి రావడానికి యాతాలకుంట, చెరుకుపల్లి గ్రామాల ప్రజలు సత్తుపల్లి రావడానికి రాకపోకలు బంద్ అయ్యాయి. అలాగే రామానగరం, గంగారం రోడ్డు మధ్యలో కొట్టుకు పోవడంతో ఈ గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచి పోయాయి. రోడ్లు కొట్టుకుపోయిన ప్రదేశాలకు కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, సీఐ జె. మోహన్‌బాబు, తహసీల్దార్ యోగీశ్వరరావు, ఆర్‌ఐలు నరేష్; జానిమియాలు పరిశీలించి గండ్లు పూడ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. వర్షాల మూలంగా డివిజన్‌లోని ఈ దిగువ తెలిపిన వరి, మొక్కజొన్న, పత్తి, మర్చి పంటలు దెబ్బతిన్నాయని ఖమ్మం వ్యవసాయశాఖ జేడి విజయ నిర్మల ప్రభుత్వానికి నివేధిక పంపారు. 87 గ్రామాలలో 13 వేల 961 మంది రైతులకు చెందిన 23,449 ఎకారాలు



వరి పంట మరియు 53 ఎకరాల్లో 23 మంది రైతుల పత్తి, 1127 ఎకరాల్లో 403 మంది రైతులకు మొక్కజొన్న, 2845 ఎకరాల్లో 1937మంది రైతులకు చెందిన మిర్చి తోటలు తీవ్రంగా బ్బతిన్నట్లుగా జేడి ప్రాథమిక నివేధికలో ఉన్నతాధికారులకు నివేధికలు పంపినట్లు బుధశారం పత్రికలకు తెలిపారు.

# ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని సన్మానించిన సర్పంచ్

దేవరుప్పుల, డిసెంబరు 7 (ప్రభాతవార్త) :
దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామ సర్పంచ్ దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, పాలకుర్తి నియోజకవర్గం నుంచి నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝన్సీ రెడ్డి లను హైదరాబాద్ లోని వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.




## మంత్రి తుమ్మలను కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



కల్లూరు, డిసెంబర్ 07, (ప్రభాతవార్త)
మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, క్రిసెంట్ ఫార్మసీ కంపెనీ జానిమియా, నల్లమల వెంకటేశ్వరరావు తదితరులు తుమ్మల నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోవు రోజుల్లో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడం జరిగిందని, ప్రమాణ స్వీకారం అనంతరం జిల్లాల పర్యటనలో భాగంగా సత్తుపల్లి వస్తానని, సత్తుపల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తుమ్మల చెప్పినట్లు నాయకులు తెలిపారు.

## రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి తరలిన నాయకులు



కల్లూరు, డిసెంబర్ 07, (ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి కాంగ్రెస్ మండల నాయకులు గురువారం తరలివెళ్ళి నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌ను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య బంజర్ కార్యకర్తలు బుర్రి వీరయ్య, బందెల రాధాకృష్ణమూర్తి, జక్క కృష్ణయ్య, పెద్దబోయిన శ్రీనివాసరావు, బుర్రి వెంకటరామయ్య తదితరులు తరలివెళ్ళారు.

## బంజర రింగ్ సెంటర్‌లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



పెనుబల్లి రూరల్, డిసెంబర్ 07, (ప్రభాతవార్త):
తెలంగాణ ముఖ్యమంత్రిగా గురువారం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా, అలాగే జిల్లా నాయకులు తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మండల పరిధిలోని బంజర రింగ్ సెంటర్‌లో కాంగ్రెస్ శ్రేణులు మరియు నాయకులు, కార్యకర్తలు భారీగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి కిరణ్ కుమార్, గోదా చెన్నారావు, వంగా నిరంజన్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, తాళ్లూరి సురేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తుఫాన్‌వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

*జఫర్‌గడ్, డిసెంబరు 7 ప్రభాతవార్త :*

జఫర్‌గడ్ మిగ్‌జాం తుఫాన్‌వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాలో చేతికొచ్చిన పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాపర్తి సోమయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుఫాన్‌వల్ల దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనావేసి పరిహారం చెల్లించాలి. మిగ్‌జాం తుఫాన్‌వల్ల రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారని పంటనష్టాన్ని అంచనా వేసి తక్షణం రైతాంగానికి పరిహారం అందించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నట్లు తెలిపారు. ఒకేసారి 18సెంటీమీటర్లకు పైగా వర్షం కురువడంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని, ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదేవిధంగా టమాట, వంగ, బీర, బెండతోటలు కూడా దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. కల్లాళ్ల ఉన్న వరి తడిసిపోవడంతో మొలకలొచ్చే పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా కల్లాల్లో ఉన్న మిర్చి కూడా తడిసి తీవ్రంగా నష్టం వాటిల్లింది. కోతదశలో ఉన్న వరిపంట కూడా నేలరాలి దెబ్బతిన్నది. రాష్ట్ర ప్రభుత్వం పంటనష్టాన్ని తక్షణం అంచనా వేసి నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు రూ.20వేలు, వాణిజ్యపంటలకు ఎకరాకు రూ.40వేలు చెల్లించాలని కోరారు. వర్షాల వల్ల మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని విజ్ఞప్తిచేశారు.

## వంగాల మృతదేహాన్ని సందర్శించిన ఎర్రబెల్లి



*దేవరుప్పుల, డిసెంబరు 7 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు వంగాల చిరంజీవి బుధవారం బైక్ ప్రమాదంలో మరణించారు. ఈసందర్భంగా చిరంజీవి మృతదేహాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చూసి కంటతడి పెట్టుకున్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అన్నివిధాలుగా అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లాసుందర్ రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల నాయకులు కొల్లూరి సోమన్న, చింత రవి, ఏల సుందర్, సుడిగెల హనుమంతు, కోతిప్రవీణ్, జోగు సోమనర్సయ్య, గడ్డం రాజు, మేడ వెంకటేశ్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీచైర్మన్‌కు ఘన నివాళులు..



*చిల్పూర్, డిసెంబరు 7 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి మృతిచెందిన సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంపత్, అభిమానులు, కొండాపూర్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రంగయ్య మృతితో పార్టీకి తీరనిలోటు

*బచ్చన్నపేట, డిసెంబరు 7 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం వీఎస్ఆర్ నగర్ గ్రామానికిచెందిన సీపీఎం కార్యకర్త చింతల రంగయ్య మృతిచెందారు. గురువారం సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డిలు రంగయ్యమృతికి సంతాపం తెలియచేస్తూ ఆయన భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పి పూలమాలవేసి నివాలులర్పించారు.

## నూతన ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



*కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో తెలంగాణలో ఏర్పడిన నూతన ప్రభుత్వానికి పీఆర్టీయు కామేపల్లి మండల శాఖ గురువారం శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తుందని పీఆర్టీయు మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు తెలిపారు.నూతనంగా ఏర్పడిన సర్కార్ అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు, కోర్టులలో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసుల పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని,అదే విధంగా ఉపాధ్యాయులు జీపీఎఫ్, సరెండర్ లీవ్, మెడికల్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఎలను మంజూరు చేయాలని, జీవో నెంబర్ 317తో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయకుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.సీపీఎస్‌ను రద్దు చేయాలని, ఇంకా అపరిష్కృతంగా ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, జైబా,ఎస్.నాగిరెడ్డి, వెంకటరమణ, వెంకన్న, మురళీధర్‌రెడ్డి, మీర్యా, మాలిక, జయ, కుసుమకుమారి, ఇందిర, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రభుత్వం పరిహారం అందజేయాలి



*కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*

అకాల వర్షాల వలన పంట నష్టం వాటిల్లిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారంను అందజేసి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.సీపీఎం,రైతు సంఘం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వర్షంతో దెబ్బతిన్న పంట పొలాలను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.... గత 3రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల వలన పంటలు మునిగిపోయి రైతాంగం తీవ్ర ఆవేదనలో ఉన్నారని అన్నారు.వర్షాలకు మిర్చి, వరి, పత్తి నీట మునిగి నేలమట్టమయ్యాయని అన్నారు.వెంటనే అధికారులు సర్వే నిర్వహించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని అందించిరైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి,సీనియర్ నాయకులు, రైతు సంఘం జిల్లా నాయకులు వింజం నాగభూషణం, బాదావత్ శ్రీను, గుండా వెంకటరెడ్డి, అడప ఉపేందర్, కాటినేని కృష్ణమూర్తి, కిన్నెర రామచంద్రయ్య, ఉప్పతల వెంకన్న,సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్యను అభినందించిన మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*



పండితాపురం గ్రామానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ శాసన సభ్యులు కోరం కనకయ్యను గురువారం అభినందించారు.ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో కోరం అఖండ విజయం సాధించటంతో పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, బొమ్మిడి శ్రీనుయాదవ్, చెన్ను వెంకటరమణ, బాలిని శ్రీశైలం, పల్లెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## బ్యాంకింగ్, డిజిటలైజేషన్ పై విద్యార్థులకు అవగాహన




*నేలకొండపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్మీడియేట్ వృత్తి విద్య కోర్సు వో.ఏ గ్రూప్ విద్యార్థినీ,విద్యార్థులు బ్యాంకింగ్ వ్యవస్థలో పనితీరు డిజిటలైజేషన్ ప్రాముఖ్యత, బ్యాంకింగ్ కార్డ్సు గురించి తెలుసుకునేందుకు గురువారం నేలకొండపల్లి లోని ఎస్‌బిఐ బ్రాంచ్‌ను సందర్శించారు. విద్యార్థినీ,విద్యార్థులకు పలు అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్.శాస్త్రి, అధ్యాపకులు ఎన్‌వి సూర్యప్రకాష్, డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్ట పరిహారం చెల్లించండి



*నేలకొండపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*

మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా ఈదురు గాలులతో కురిసిన వర్షం వలన మంగాపురం గ్రామం లోని కొంతమంది రైతులకు చెందిన వరి, మిరప పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి, మిరప పంటలు నేలకు ఒరిగిపోయి క్రింద పడ్డాయి. పంట చేతికి వచ్చిన దశలో వరి పంట పూర్తిగా నేలకు ఒరిగిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అకాల తుపాన్ కారణంగా బాగా నష్టపోయామని రైతులు తేజావత్ వెంకటేశ్వర్లు, భూక్య బక్క, మోహన్‌రావు వెల్లడించారు. తమకు జరిగిన పంట నష్టంకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు.

## మంత్రి తుమ్మలను అభినందించిన నల్లమోతు లక్ష్మయ్య

*కామేపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత, ఖమ్మం శాసన సభ్యులు తుమ్మల నాగేశ్వరరావును కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, పెంజరమడుగు ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్లో రాష్ట్ర రోడ్లు భావనాల శాఖ మంత్రిగా తుమ్మల నియమితులు కావటం అభినందనీయం అన్నారు.ఇలాంటి పదవులు మరెన్నో అందుకోవాలని అలాగే ప్రజలకు మరింత సేవలు అందిస్తూ మన్ననలను పొందాలని ఆయన ఆకాంక్షించారు.

# గుర్తింపు సంఘం ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

**- సమీక్షించిన టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**
తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా, కార్పోరేట్, ఇల్లెందు, మణుగూరు, భూపాలపల్లి ఏరియాల్లోని ముఖ్య నాయకఉలు, యువ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు కవితక్క స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను ఉద్దేశించి పార్టీ క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. పోరాటం చేసి తెలంగాణను సాధించుకున్నామని, అదే స్పూర్తితో రాబోయే సింగరేణి ఎన్నికల్లో తెలంగాణ బొగ్గుగని కారఇ్మక సంఘం కొత్తగూడెం ఏరియాలో గులాబీ జెండా ఎగరేలా నాయకులందరూ ఐకమత్యంతో పనిచేసి యూనియన్ గెలుపొందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురాద్, జల్లి కిరణ్, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, గౌస్, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, క్రాంతి కుమార్, మురళీకృష్ణ, నరసింహారావు,. సవీర్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తింపు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

**కొత్తగూడెం, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**
సింగరేణి ప్రధాన కార్యాలయంలో గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జీఎం పర్సనల్ బసవయ్య తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్‌లో కార్పోరేట్, ఇల్లెందు, కొత్తగూడెం, మణుగూరు ఏరియాల సింగరేణి గుర్తింపు ఎన్నికల నిర్వహణ కోసం చేయాల్సిన ఏరానపట్లపై ఆయన సూచనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ కేఆర్‌వీకే ప్రసాద్‌తో మాట్లాడారు. యూనియన్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 24 పోలింగ్ బూత్‌లు, 72 పోలింగ్ బాక్సులు అవసరమని అన్నారు. అందుకుగాను ఎన్నికల నిర్వహణ కోసం 124 మంది సిబ్బంది (ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, పోలింగ్ ఆఫీసర్లు), ఓట్ల లెక్కింపు కోసం 57 మంది సిబ్బందిని, కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లు కేటాయించమని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, డీజీఎం వేణుగోపాలరావు, వైవీఎల్ వరప్రసాద్, డీజీఎం హరిశంకర్, సీనియర్ పీవో జీకే కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



## తుఫాన్ వల్ల కుదేలయిన రైతాంగం

**-నీటిలో పంటలు లభోదిభోమంటున్న రైతాంగం**
**-రైతాంగాన్ని ఆదుకోవాలంటూ పలువురు డిమాండ్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
మిచౌంగ్ తుఫాన్ దుమ్ముగూడెం మండలంలోని రైతాంగానికి భారీ నష్టాన్నే కలిగించింది. తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా దుమ్ముగూడెం మండలంలో కురిసిన భారీ వర్షాలకు చేతి అందివచ్చిన వరి, పత్తి, మిరప చేను నీట మునిగాయి. దుమ్ముగూడెం మండలంలో సుమారు 25వేల ఎకరాల వరి, 25వేల ఎకరాల పత్తి పంటను రైతాంగం సాగు చేశారు. పంట చేతికి వచ్చిన తరుణంలో కురిసిన అకాల వర్షం గాలి దుమారానికి పంటలు నేలకు ఒరిగాయి. వరి మొళ్లల్లో నేలకు ఒరిగిన వరి కంకులు నీటిలో మునిగాయి. వరి కోతలు కోసి మెదలపై ఆరబెట్టిన వరి పంట కూడా నీటిలో మునగడంతో రైతులు లభోధిభోమంటున్నారు. ఎంతో కష్టనష్టాలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొద్ది రోజుల్లో చేతికి అందివస్తున్న తరుణంలో ఈ అకాల వర్షం బారీ నష్టాన్ని కలిగించింది. ఇక పోతే మిర్చి పంటలు వేసిన రైతాంగం భారీ నష్టాన్నే చవి చూశారు. మిర్చి మొక్కలు నేలకు ఒరిగి పలు గ్రామాల్లో రైతాంగానికి తీవ్ర విషాధాన్ని కలిగించింది. ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ప్రభుత్వం ప్రకటన కోసం రైతాంగం ఎదురుచూపులు చూస్తుంది.

**-పంట నష్టపరిహారాన్ని చెల్లించాలి**
తుఫాన్ ప్రభావంతో దుమ్ముగూడెం మండలంలో నష్టపోయిన పంటలకు సర్వే నిర్వహించి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని పలు రాజకీయ పార్టీ నాయకులు, వివిధ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాయి. కష్టపడి అప్పులు చేసి, పెట్టుబడి పెట్టి పంటలు పండించిన రైతాంగానికి పంటలు చేతికి వచ్చిన తరుణంలో కోలుకోలేని దెబ్బ తగిలిందని, రైతాంగాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. పంట నష్టాన్ని అంచనా వేయడానికి అధికారులను క్షేత్రస్థాయిలో పంపించి అంచనాలు తయారు చేసి పంట నష్టం త్వరిత గతిన రైతాంగానికి అందేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఈవీఎం అదనపు గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలి






**- జిల్లాకలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**
ఈవీఎం అదనపు గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. గురువారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణం లోని ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మరమ్మతులు నిర్వహణకు అదనపు గోదాం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. గోదాం చుట్టుపక్కల ప్రహరీగోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా గోదాములో ఉన్న ఈవీఎం మెటీరియల్ పరిశీలించి పటిష్ట పర్యవేక్షణ చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా, ఆర్డీవో శిరీష, తహసీల్దార్ పుల్లయ్య, డీఈ నాగేశ్వరరావు, ఎన్నికల విభాగం డీటీ రంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తులు చేసుకోండి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం ప్రభాతవార్త:**
సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గల గిరిజన నిరుద్యోగ యువతకు స్టాఫ్ సెలక్షన్ కమీషన్ జీడీ కానిస్టేబుల్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకై 2 నెలల ఉచిత ఆన్లైన్ శిక్షణ కల్పించుటకు దరఖాస్తులు స్వీకరించబడునని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేని అభ్యర్థులకు భద్రాచలం యూత్ ట్రైనింగ్ సెంటర్ లేదా, సుదిమల్ల, ఇల్లందు యూత్ ట్రైనింగ్ సెంటర్ లేదా మద్దులపల్లి ఖమ్మం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు దరఖాస్తు చేసుకోగలరని, వేతనం రూ.21,700 నుండి రూ.69,100 గల ఈ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు గిరిజనులు అధిక సంఖ్యలో సాధించేలా ఐటీడీఏ ద్వారా సహకారం అందిచడం జరుగుతుందని తెలిపారు. కావలసిన అర్హతలు వయస్సు 18 సంవ్సతరాలు నుండి 23 సంవత్సరాలలోపు ఉండాలని, ఎత్తు మగవారు 170 సెంటీమీటర్లు, ఆడవాళ్లు 157 సెంటీమీటర్లు ఉండాలని, విద్యార్హతలు 10వ తరగతి పాస్ అయి ఉండాలని, గిరిజన అభ్యర్థులకు ఫీజు మినహాయింపు కలదని తెలిపారు. కావున గిరిజన అభ్యర్థులు ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని, తదనంతరం గూగుల్ షీట్ నందు ఉచిత ఆన్‌లైన శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఐటీడీఏ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 15వ తేదీన ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించి అభ్యర్థుల ఎంపిక చేయబడును అని, మరిన్ని వివరాలకు వైటీసీ ఇల్లందు 8106141505, వైటీసీ ఖమ్మం 9676744742, భవిత సెల్ ఐటీడీఏ భద్రాచలం 8143840906 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## దేశ ప్రజల సంరక్షణలో సైనికుల సేవలు ఎంతో అమూల్యమైనవి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 7 - ప్రభాతవార్త:**



దేశ ప్రజల సంరక్షణలో సైనికులు సేవలు ఎంతో అమూల్యమైనవని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఫ్లాగ్‌డేని పురస్కరించుకొని సైనికులకు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మాజీ సైనికులు ఐడీవోసీలోని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 1949 సంవత్సరం నుంచి దేశాన్ని కాపాడేందుకు వీరమరణం పొందిన, పోరాటాన్ని కొనసాగించిన అమరవీరులు, విధి నిర్వహణలో సిబ్బంది ఉన్నగౌరవించడానికి డిసెంబర్ 7వ తేదీని దేశవ్యాప్తంగా సాయుధ దళాల పతాక దినోత్సవంగా పాటిస్తున్నామని అన్నారు. సైనికులు దేశం యొక్క గొప్ప ఆస్తులలో ఒకరని, వారి సేవలకు సెల్యూట్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సైనికులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రాంతీయ సైనిక సంక్షేమ కార్యాలయంకు దక్కిన అవార్డు

**రాష్ట్ర గవర్నర్ చేతల మీదుగా అవార్డు ప్రదానం**



**ఖమ్మం,డిసెంబర్ 7, ప్రభాతవార్త ః**
2022వ సంవత్సరంకు సాయుధ దళాలఫ్లాగ్ డేకు గాను తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా నిధులు సేకరించినందుకు ఖమ్మం ప్రాంతీయ సైనిక సంక్షేమ కార్యాలయంనకు అవార్డు దక్కింది. తెలంగాణ రాష్ట్ర గౌరవ గవర్నర్ తమిళ సై అవార్డును ప్రధానం చేశారు. కార్యక్రమంలో సైనిక సంక్షేమ శాఖ సంచాలకులు రిటైర్డ్ కల్నల్ రమేష్‌కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె శ్రీరామ్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు, వాసు పాల్గొన్నారు.